
నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 24, డిసెంబర్ 2024 | 16 పేజీలు




## అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

14లో...



# ఆదమరిస్తే.. జల సమాధే

## జలాల్‌పురం చెరువు రహదారి వద్ద జరభద్రం

- ఐదుగురు యువకులు జల సమాధి మరవకముందే తాజాగా మరొక ఘటన
- ప్రమాదాలు పునరావృతం అయినా పట్టింపులేని అధికారులు
- అధికారుల వ్యవహారంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు
- ప్రమాద సూచికలు ఏర్పాటు చేసి ప్రమాదాలను అరికట్టాలని వేడుకోలు

భూదాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :

భూధాన్‌పోచంపల్లి మండలంలోని జలాల్‌పురం చెరువు వద్ద గల రహదారి ప్రాంతంలో వరుస ప్రమాదాలు చోటుచేసుకుంటున్నా అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నెల 7వ తేదీన తెల్లవారుజామున మద్యం మత్తులో పోచంపల్లికి వస్తుండగా జలాల్ పురం చెరువులోకి కారు దూసుకెళ్లి ఐదుగురు యువకులు జల సమాధి ఘటన మరవకముందే మరొకసారి తాజాగా ఈ నెల 21న అదే చెరువులో మళ్లీ అదుపుతప్పి కారు దూసుకెళ్ళడం తీవ్ర భయాందోళనకు గురి చేసింది. అదృష్టవశాత్తు ఈ ఘటనలో కారులోని ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

2 లో..

## పెండింగ్ లేకుండా సమస్యలను పరిష్కరించాలి

కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి, డిసెంబర్ 23 ప్రభాతవార్త :

వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీలను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 55 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖా స్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 36,జిల్లా పంచాయతీ శాఖ 6, హౌసింగ్ 5, జిల్లా సంక్షేమ శాఖ 3, మున్సిపాలిటీ 2, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ 2, ఫుడ్ సేఫ్టీ 1 ఒక దరఖాస్తు చొప్పున స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లడుతూ స్టేట్ ప్రజావాణి లో మన జిల్లాకి సంబంధిచిన దరఖాస్తులను లేకుండా పూర్తి స్థాయి లో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ కోరారు. శాఖల వారీగా పూర్తి స్టాయి లో సమీక్ష లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అధికారులు ఇందిరమ్మ ఇళ్ల సర్వే పై పూర్తి స్థాయి లో ప్రతేక్య శ్రద్ధ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, ముఖ్య కార్య నిర్వహణ అధికారి శోభ రాణి , జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగి రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# భూ భారతిపై.. ఆశలు

అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్‌ను రద్దుచేసి భూభారతి తీసుకొస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేసింది. ఎట్టకేలకు కొంతకాలంగా ఇబ్బందులు పడుతున్న రైతులకు భూభారతి చట్టంతో ప్రయోజనం కలగనుంది. ధరణి పోర్టల్ కారణంగా ఎన్నో సమస్యలు ఏర్పడ్డాయని పదేపదే విమర్శలు చేసిన కాంగ్రెస్ నేతలు అనుకున్నట్లుగా ధరణి కి చరమగీతం పాడి భూభారతి చట్టానికి స్వాగతం పలికారు. ధరణి కారణంగా పట్టా భూములు కూడా సీలింగ్ భూముల్లో చూపించడం సాదా బై నామాల సమస్య పరిష్కారం కాకపోవడం సంవత్సరాల తరబడి రైతులు ఎదురు చూడటం మరెన్నో సమస్యలు ఉత్పన్నమైన నేపథ్యంలో కాంగ్రెస్ భూభారతి చట్టానికి ఆమోద ముద్ర వేసింది.

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)



కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ధరణి సమస్యలపై ఆందోళనలు కూడా చేసిన సంగతి తెలిసిందే. అధికారంలోకి రాగానే రైతులకు ఇచ్చిన హామీని అమలు చేసే దిశగా వారికి ఇబ్బందులు లేకుం డా ఉండేందుకు భూభారతి ఉపయోగపడేలా చట్టం తీసుకొచ్చారు. ధరణి తప్పులను భూభారతితో సరి చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించిన అధికారులు ఉద్యోగులపై కూడా చర్యలు తీసుకునేలా ఈ చట్టం పకడ్బందీగా అమలు చేసేందుకు





- తీరనున్న సాదా బై నామాల సమస్యలు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వేల సంఖ్యలో దరఖాస్తుల పెండింగ్
- ఏళ్ల తరబడి ఎదురుచూపులు
- పకడ్బందీగా అమలుకు ప్రభుత్వం చర్యలు

2 లో..



## పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అధికారులు ఎక్కువ దృష్టి సాధించాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 23

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై

2లో...

# భూ భారతిపై కొండంత ఆశలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రభుత్వం కంకణం కట్టుకుంది. రికార్డులను ముందుగా అప్డేట్ చేసి ఆ తర్వాత అన్యాక్రాంతమైన భూములను తిరిగి స్వాధీనం చేసుకుని పేదలకు పంచే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుంది. సామాన్యుల భూ హక్కుల పరిరక్షణ ధ్యేయంగా ఈ చట్టాన్ని తీసుకువచ్చారు. దేశంలోని 18 రాష్ట్రాల్లోని ఆర్ ఓ ఆర్ చట్టాలను అధ్యయనం చేసి భూభారతి చట్టంలో పొందుపరిచి అమలు చేసేందుకు నిర్ణయించారు. మేధావులు కవులు విశ్రాంత అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజల తో చర్చా వేదిక నిర్వహించి వారి సూచనలు సలహాలు మేరకు ఈ చట్టాన్ని రూపొందించారు. అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని రాష్ట్ర శాసనసభలో నూతన చట్టానికి ఆమోదం తెలిపారు. ఇది ఇలా ఉండగా సాదా బైనమాల సమస్యకు పరిష్కారం దొరుకుతుందని రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 25,500 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. సంవత్సరాల తరబడి దరఖాస్తుదారులు సమస్య పరిష్కారానికై ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం కూడా భూభారతితో సాదా బైనమాల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. కొంతమేరకు ఊపిరి పీల్చుకున్నారు. ముందుగా దరఖాస్తులను పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అనంతరము పరిష్కారం చేయనున్నారు. 2020 సంవత్సరంలో గత ప్రభుత్వము ధరణి పోర్టల్ ను తీసుకొచ్చింది. అందులో అన్ని రకాల ఆప్షన్స్ లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా సాదా బైనామాలు కలిగిన రైతులు పడ్డ బాధలు వర్ణనాతీతం. గత ప్రభుత్వానికి అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో ఆశలు వదులుకున్నారు. భూభారతితో వారిలో ఆశలు చిగురిస్తున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వేల సంఖ్యలో సాదా బైనమాల దరఖాస్తులు ఉన్న సంగతి సూర్యాపేట జిల్లాలో 8,564 దరఖాస్తులు, నల్లగొండ జిల్లాలో 13,080 దరఖాస్తులు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 3,786 దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తులన్నీ పెండింగ్లో ఉన్నాయి. గత ప్రభుత్వము శాసనసభ ఎన్నికలకు ముందు సాదా బైనామాల సమస్య పరిష్కారానికి దరఖాస్తులు స్వీకరించి విచారణ ప్రారంభించింది. ఈ లోపు ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో నిలిచిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం సాదా బైనామాల సమస్య భూభారతితో పరిష్కరించేందుకు కంకణం కట్టుకుంది. ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని పెండింగ్ లో ఉన్న సాదా బై నామాలను క్రమబద్ధీకరణ చేయనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. సరైన విచారణతో రిజిస్ట్రేషన్ చేసిన వెంటనే మ్యుటేషన్ అప్పీ లకు అవకాశం ఉంది. వివాదాలు డబుల్ రిజిస్ట్రేషన్లు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. భూ రికార్డుల సవరణలో భాగంగా డిజిటల్ ల్యాండ్ రికార్డుల సవరణ పార్ట్ బి కేసులపై నిర్ణయానికి అవకాశం ఉంది. జిల్లాస్థాయిలో రెండంచుల అప్పీలు వ్యవస్థ ప్రత్యేక భూ పరిపాలన ట్రిబ్యునల్స్, పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం గ్రామానికి రెవెన్యూ అధికారి ప్రతి భూకమతానికి ప్రత్యేక సంఖ్య తో కూడిన భూధార్ అమలు చేయనున్నారు.

భూభారతి చట్టం 2024 సాదా బైనామాల సమస్య పరిష్కారంతోపాటు ధరణితో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల సమస్యలు కూడా పరిష్కారం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ఆదమరిస్తే జలసమాధే

**(మొదటి పేజీ తరువాయి..)**

బాధితులు తెలిపిన వివరాల ప్రకారం పోచంపల్లి మండల పరిధిలోని హైదర పూర్ గ్రామానికి చెందిన గూడూరు చంద్రారెడ్డి, సగ్గు ఎల్లారెడ్డి హైదరాబాదులో నివాసం ఉంటున్నారు.. కాగా మధ్యాహ్నం ఒకటి గంటలకు బ్యాంకు పని నిమిత్తంగా హైదరాబాద్ నుండి పోచంపల్లికి వస్తున్న క్రమంలో జలాల్ పూర్ చెరువు దగ్గర ఒకేసారి అదుపుతప్పి చెరువులోకి దూసుకెళ్లడం జరిగింది. స్వల్ప గాయాలతో బయటపడినట్లుగా తెలియజేశారు. కాగా గ్రామస్తులు ఒక్కసారిగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఐదుగురు యువకుల జల సమాధి మరవకముందే మరొక ఘటన జరగడం దీనిపై అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చేయడం పరాకాష్ట అని మండిపడుతున్నారు. సమీప గ్రామాల ప్రజలు జలాల్పూరం చెరువు రహదారి వద్ద జరభద్రం బిడ్డ అంటూ తమ బంధువులకు, కుటుంబసభ్యులకు తెలియజేస్తున్నామని, ఆ రహదారి గుండా తమకు సంబంధించిన వారు ఎవరైనా వస్తున్నా లేదా వెళ్తున్నారంటూ వారు క్షేమం వెళ్తున్నారా అని ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. ఒకే సారి ప్రమాదంలో ఐదుగురు యువకులు జలసమాధి అయినటువంటి పెద్ద ప్రమాదం చోటుచేసుకుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మృతుల తల్లిదండ్రుల కడుపు శోకం అంతా ఇంతా కాదు. అటువంటి శోకసంద్రానికి మరెవరూ గురికాకుండా అధికారులు ముందస్తుగా ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకుండా నిద్రమత్తులో ఉండడం కారణంగానే మరో ప్రమాదం చోటుచేసుకుందని, అదృష్టవశాత్తు కారులోని ప్రయాణికులు చిన్నపాటి గాయాలతో బయట పడ్డారే కాని, ప్రాణనష్టం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని సంబంధిత అధికారులపై స్థానికులు దుమ్మెత్తి పోశారు. ఇప్పటికైనా అధికారులు నిద్రలేచి జలాల్పురం చెరువు వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేసి ప్రమాదాలను అరికట్టాలని పలువురు హితవు పలికారు.

# పోలింగ్ కేంద్రాలను ఈఆర్ఓలు పరిశీలించాలి

**ప్రభాతవార్త, సూర్యాపేట**

ఎక్కువగా ఓట్లు నమోదైన పోలింగ్ కేంద్రాలు, ఎక్కువగా ఓట్లు తొలగించిన పోలింగ్ కేంద్రాలను ఈ ఆర్ ఓ లు పరిశీలించి ఎక్కువ నమోదు కావటానికి గల కారణాలు తెలుసుకోవాలని రోల్ అబ్జర్వర్, బి సి వెల్ఫేర్ కమిషనర్ బి బాల మాయ దేవి అన్నారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరము లో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి రోల్ అబ్జర్వర్, బి సి వెల్ఫేర్ కమిషనర్ బి బాల మాయ దేవి స్పెషల్ సమ్మరి రివిజన్ 2025 పై జిల్లాలోని ఈ ఆర్ ఓ లతో, ఎ ఈ ఆర్ ఓ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రోల్ అబ్జర్వర్ మాట్లాడుతూ మరణించిన వారి ఓట్లు మరణ ధ్రువీకరణ పత్రం ద్వారా గానీ వారి కుటుంబ సభ్యుల స్టేట్ మెంట్ తీసుకొని గాని తొలగించాలని సూచించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం నాటికి ఎపిక్ కార్డులు పంపిణీ చేయటానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. సూపర్ చెకింగ్ ఫారం లను త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఓటర్ల జాబితాలో ఉన్న ఫోటోలను జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. తదుపరి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ జిల్లాలో నాలుగు నియోజకవర్గాల పరిధిలో 1205 పోలింగ్ కేంద్రాలలో మహిళ ఓటర్లు 5,15,617 అలాగే పురుషుల ఓట్లు 4,92,446 ఉన్నాయని మొత్తం 10,08,120 ఓట్లు ఉన్నాయని వాటిలో వికలాంగుల ఓట్లు 18044 ఉన్నాయని, 1819 సంవత్సరాల వారివి 20,664 ఓట్లు ఉన్నాయని అలాగే 85 సంవత్సరాలు పై బడిన వారు 7357 మంది ఉన్నాయని తెలిపారు. జిల్లా లో 1205 బి యల్ ఓ లు, 121 సూపర్ వైజర్లు విధులు నిర్వహిస్తున్నారని లింగ నిష్పత్తి 1045 ఉన్నదని, అలాగే ఓటర్ జనాభా నిష్పత్తి 755 గా నమోదు అయినదని తెలిపారు. జిల్లాలో నవంబర్ 9,10,23 అలాగే 24 తేదీలలో లో నాలుగు స్పెషల్ క్యాంపెనింగ్ డే లు నిర్వహించటం జరిగిందని వాటి ద్వారా ఫారం 6 లు 216, ఫారం 7 లు 43, ఫారం 8 లు 129 మొత్తం 388 దరఖాస్తు లు వచ్చాయని వివరించారు. ఇప్పటి వరకు జిల్లాలో ఫారం 6, 7,8, 15,726 దరఖాస్తులు స్వీకరించగా వాటిలో 12,916 ఆమోదం తెలపటం జరిగిందని అలాగే 2761 తిరస్కరించటం జరిగిందని , మిగిలిన 49 దరఖాస్తులు విచారణలో ఉన్నాయని తెలిపారు. ఓటర్ల జాబితాపై పలు మార్లు రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించమని, మరణించిన వారి ఓట్లు డెత్ సర్టిఫికెట్ ద్వారా గాని కుటుంబ సభ్యుల అనుమతి తో గానీ తొలగిస్తామని, ఎక్కువ ఓట్లు నమోదైన అలాగే తొలగించిన పోలింగ్ కేంద్రాల ఓట్లను పరిశీలన చేస్తామని, సూపర్ చెక్ ఫారం లు త్వరగా పరిష్కరిస్తామని, ఎపిక్ కార్డు లు జాతీయ ఓటర్ల దినోత్సవం నాటికి పంపిణి చేస్తామని రోల్ అబ్జర్వర్ కి కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ పి రాంబాబు, ఆర్ డి ఓ లు వేణు మాధవ్, సూర్యనారాయణ, ఎలక్షన్ సూపరిటేడెంట్ శ్రీనివాసరాజు, వేణు తహసీల్దార్ లు, ఎలక్షన్ డి టి లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అధికారులు ఎక్కువ దృష్టి సాధించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

సమీక్షించారు. జిల్లాలో మాత, శిశు మరణాలు సంభవించకుండా చూసుకోవాలని, గర్భిణీ స్త్రీలకు నెలవారి క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించాలని, నవజాత శిశు కేసులను ప్రభుత్వ ఆసుపత్రి నుండి నిలోఫర్ కి పంపించే సమయంలో ఆలస్యం కాకుండా చూసుకోవాలని చెప్పారు. ప్రభుత్వం ఇటీవల జిల్లాకు అదనంగా 108 అంబులెన్స్ లు మంజూరు చేసిందని వాటిని ఉపయోగించుకోవాలని చెప్పారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో కవల పిల్లల ప్రసవాలు నిర్వహించవద్దని, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రులు, లేదా ఏరియా ఆసుపత్రులకు పంపించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డి సి హెచ్ ఎస్ మాత్రు నాయక్ లకు సూచించారు. ఈ సందర్భంగా పెండింగ్లో ఉన్న వివిధ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఆమె సమీక్షించారు. కాగా సోమవారం (83) మంది పిర్యాదుదారులు ఫిర్యాదులను సమర్పించారు. ఈ సోమవారం సైతం వ్యక్తిగత అంశాలు, పెన్షన్లు భూమికి సంబంధించిన అంశాల పై ఎక్కువ ఫిర్యాదులు ఉన్నాయి. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ అమరేందర్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా చేయాలి

**కలెక్టర్ హనుమంతరావు**

**బీబీనగర్ డిసెంబర్ 23, ప్రభాతవార్త**

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు పేర్కొన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను సోమవారం కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లు లేకుండా యాప్ లో వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణంగా పరిశీలించి దరఖాస్తుదారుల వివరాలను ప్రభుత్వానికి అందించాలన్నారు. పొరపాట్లు లేకుండా స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. సర్వేను పారదర్శకంగా చేయాలని అన్నారు. సర్వేపై దరఖాస్తుదారులకు ముందస్తు సమాచారం అందించాలని, ప్రజలు సైతం అవసరమైన డాక్యుమెంట్లను సిద్ధం చేసుకుని సర్వే కోసం వచ్చే ఎన్యుమరేటర్లతో సహకరించాలని సూచించారు. ప్రతిరోజు నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు



ఎన్యుమరేటర్లు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు సర్వే పూర్తి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు రావడానికి వీలులేదని కలెక్టర్ తెలిపారు. గ్రామంలోని పలువురు ఇండ్ల వద్దకు వెళ్లి సర్వే తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి కేతావత్ అలివేలు సిబ్బంది పాల్గొన్నారు.

# మోత్కూర్ ను రెవిన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని వినతి

**భువనగిరి, డిసెంబర్ 23 ప్రభాతవార్త:**

మోత్కూరు మండలాన్ని రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ హనుమంతరావు కు బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇక్కడ రెవిన్యూ డివిజన్ లేకపోవడం వల్ల జిల్లా కేంద్రమైన భువనగిరి కి వెళ్లాలంటే 42 కి.మీ దూరంలో ఉందని.. అడ్డగూడూరు మండలంలోని లక్ష్మీదేవి కాల్వ ప్రజలకు సుమారుగా 70 కి.మీ. దూరంలో ఉందన్నారు. ప్రజల సౌలభ్య కొరకు గత ప్రభుత్వం 5 మండలాలకు ఒక రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేసిందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అంత్యంత వెనుకబడిన మండలంగా మోత్కూరు ఉందని తెలిపారు. ప్రజల సౌలభ్య పరిపాలన నోచుకోవాలంటే అడ్డగూడూరు, గుండాల,



ఆత్మకూరు (ఎం), మోటకొండూరు మండలాలను కలిపి రెవిన్యూ డివిజన్ చేయవల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందన్నారు. రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయుటకు వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుక పోతామని తెలిపినట్లు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఆయన వెంట బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల. నర్సయ్య , జయప్రకాష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త డిసెంబర్ 23*




సోమవారం సాగర్ హిల్ కాలనీ న్యూ కిడ్స్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా క్రిస్మస్ తాతవేషధారణలో ఉన్న విద్యార్థి చే కేక్ కట్ చేయించి విద్యార్థులకు మిఠాయిలు పంచారు. అనంతరం విద్యార్థులచే యేసు జననం గురించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం నరసింహ ఉపాధ్యాయులు నాగరాజు ,మంగాదేవి, హస్సేన్ బి ,స్నేహలత, మల్లిక ,హసీనా ,రాము ,ఈ దయ పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు టైం విద్యార్థిని ఎంపిక

*హాలియా, ప్రభాతవార్త, డిసెంబర్ 23:*



జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు హాలియా మున్సిపాలిటీలోని టైం పాఠశా లకు చెందిన 8వ తరగతి విద్యార్థిని సముక్త ఈ నెల 26,27,28,29 తేదీలలో చత్తీస్గఢ్ రాష్ట్రం కోర్బ జిల్లాలో జరగబోయే జాతీయ స్థాయి నెట్ బాల్ పోటీలకు తెలంగాణ జట్టు నుండి ఎంపిక కావటం జరిగింది. రాష్ట్ర స్థాయిలో నవంబర్ నెలలో 8,9,10 తేదీలలో ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ లో జరిగిన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచ్చి నందుకు గాను జాతీయస్థాయిలో ఎంపిక కావటం జరిగింది . ఈ ఎంపిక పట్ల పాఠశాల డైరెక్టర్స్ నలక రవీందర్ రెడ్డి, మంద నరేందర్ రెడ్డి, కత్తి కోటిరెడ్డి, పి.ఈ.టి లు, ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

## విద్యా వైజ్ఞానికి మహాసభల పోస్టరు ఆవిష్కరణ

*శాలిగౌరారం ప్రభాతవార్త డిసెంబర్ 23*

స్థానిక వల్లాల ఆదర్శపాఠశాలలో టి.ఎస్.యు.టి.ఎఫ్ ఆధ్వర్యంలో



తేదీలు 28,29 మరియు 30 లో జరగబోయే విద్యా వైజా..నిక మహాసభలనేపథ్యంలో....గిళీగిగినీ వల్లాల మండల కన్వీనర్ చిత్తలూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో యుటిఎఫ్ పోస్టరు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ నల్లగొండలో జరగబోయే విద్యా వైజా..నికి సభలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని కాబట్టి ప్రతిఒక్కరూ తప్పక హాజరవ్వాల్సిందిగా విజ..ప్తి చేశారు. ఈ కార్యక్రమంలో... పాఠశాల ఉపాధ్యా యులు, కుక్కడపు శ్రీనివాసు, కేతేపల్లి శ్రీను, దామెర్ల కృష్ణయ్య, సంధ్య , సంగీత, అనురాధ, స్వప్న, ఆంజనేయులు మరియు ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

### కేసు నమోదుచేసిన గుండాల పోలీసులు

**గుండాల,డిసెంబర్ 23,ప్రభాత వార్త:** ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ ను గుండాల ఎస్ఐ సైదులు పట్టుకున్నారు . గుండాల మండలంలోని వస్రా కొండూరు గ్రామం నుండి గుండాల మీదిగా ట్రాక్టర్ పై పరద కప్పుకొని ఎవరికి ఎలాంటి అనుమానం రాకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ట్రాక్టర్ (టిఆర్ టిజే 30 టి ఆర్ 0867) నెంబర్ గల ట్రాక్టర్ ను పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు సిసి బ్యాంకు వద్ద వారికి ఎదురు రాగా ట్రాక్టర్ మీద ఉన్న డ్రైవరు జక్కుల వెంకటయ్య ను పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించారు .ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను, డ్రైవర్ ను స్వాధీన పరచుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ. డి సైదులు తెలిపారు.

## క్రిస్మస్ వేడుక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

*దేవరకొండ, ప్రభాత వార్త, డిసెంబర్ 23:*



దేవరకొండ పట్టణంలో సాయి శివ ఫంక్షన్ హాల్ లో క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. క్రిస్మస్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని, క్రిస్టియన్ సోదరుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆల్లంపల్లి నరసింహ, ఆర్డీవో రమణారెడ్డి, డిఎస్పి గిరిబాబు, దేవేందర్ నాయక్, కొర్ర రామ్ సింగ్ నాయక్, తహసిల్దార్ కిరణ్ కుమార్, ఎంపీడీవో డానియల్, సీఐ నరసింహులు, ఎస్సై అజ్మీరా రమేష్, పాస్టర్లు, క్రిస్టియన్లు పాల్గొన్నారు,

## నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు అందుకున్న దన్విత

..కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసా పత్రం అందజేత

...ఆరు నెలల చిన్నారి అరుదైన రికార్డు

...హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు,తల్లిదండ్రులు



**చింతపల్లి,డిసెంబర్23,ప్రభాతవార్త:** చింతపల్లి మండలం వర్కాల గ్రామానికి చెందిన తిగుళ్ల శ్రావణి,శివ దంపతుల కూతురు దన్విత ఆరు నెలల వయసులో నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించి అందరినీ ఆశ్చర్యపరిచింది.అతి చిన్న వయసులో 9సెట్స్ ఫ్లాష్‌కార్డ్స్ అనగా 250ఫ్లష్ కార్డులను గుర్తించి ఈ ఘనత సాధించింది.సోమవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చేతులమీదుగా పాపకు ప్రశంసా పత్రం,మెడల్(పతకం) అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా చిన్నారి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.చిన్ననాటినుండే పిల్లలను క్రమశిక్షణతో పెంచడంతో మాజి సర్పంచ్ రవి,గ్రామస్తులు తల్లిదండ్రులను,6నెలల దన్వితను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గండికోట చంద్రశేఖర్, భిక్షం,సాయి,వసంత,తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు నైపుణ్యాలతో కూడిన విద్యను అందించాలి: ఎంఈవో తరి రాము

*పెద్దవూర, డిసెంబర్ 23 ప్రభాతవార్త:*



విద్యార్థులకు నైపుణ్యాలతో కూడిన విద్యను అందించాలని ఎంఈవో తరి రాము అన్నారు. సోమవారం ప్రాథమిక పాఠశాల పాల్తీతండా విద్యార్థులకు టైబెల్ట్, ఐడీ కార్డును పాల్తీ శంకర్ విద్యార్థులకు అందజేశారు. స్పోర్ట్స్ డస్సును పాల్తీ రమేష్ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎంఈవో తరి రాము హాజరై విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిన వారిని అభినందించారు. విద్యార్థుల అభ్యాసన, రైటింగ్ స్కిల్‌ను పరిశీలించారు. విద్యార్థులు గణితం, తెలుగు, ఇంగ్లీష్‌లో మంచి ప్రతిభ కనబర్చి గ్రామస్తుల అభిమానం చూరగొన్నారని తెలిపారు. ఈ కృషికి కారణమైన అందరూ ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

*గరిడేపల్లి, డిసెంబర్ 23, ప్రభాతవార్త :*



అప్పుల బాధ తట్టుకోలేక ఒక వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం గరిడేపల్లిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేరేడుచర్ల మండలం నర్సాయిగూడెం గ్రామానికి చెందిన నన్నెపంగు వెంకన్న (46) గరిడేపల్లి లో భారత్ పెట్రోల్ బంక్ నందు ఆపరేటర్ గా పని చేస్తున్నాడు వెంకన్న తన గ్రామంలో అప్పులు తెచ్చి కొత్తగా ఇల్లు నిర్మించుకుని అనంతరం అప్పులు తీర్చలేక జీవితం మీద విరక్తి చెంది ఆదివారం ఉదయం బంకు డ్యూటీలో కి వెళ్తున్నాను అని చెప్పి వచ్చాడు. గరిడేపల్లి లోని శివ నాగసాయి ఫీలింగ్ స్టేషన్ వద్దకు వచ్చిన వెంకన్న డ్యూటీ మధ్యలోనే గడ్డి మందు తాగి ఆపస్మారక స్థితిలో ఉండగా 108లో హుజూర్నగర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆయన పరిస్థితి విషమించడంతో మెరుగైన కోసం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించగా సోమవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వెంకన్న కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. చనిపోయిన వెంకన్న భార్య కళమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ తెలిపారు.

## 60 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

*చింతపల్లి,డిసెంబర్23,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని వింజమూరు తండాలో నాటు సారా తయారీ స్థావరాలపై సోమవారం నాంపల్లి సర్కిల్ ఎక్సైజ్ సిఐ సైదులు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి 60 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే నాటు సారా తయారు చేసినా,అమ్మకాలు చేసినా వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.వారివెంట నాంపల్లి ఎక్సైజ్ సిబ్బంది నాగరాజు,అశోక్ కుమార్, నాగేశ్వర్‌రావు,జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారి, సిబ్బంది, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**కట్టంగూర్, డిసెంబర్ 23, ప్రభాతవార్త** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. సంబంధించి కట్టంగూర్ పోలీసుల అందించిన వివరాల ప్రకారం శాలిగౌరారం మండలము ఇటికలపాడు గ్రామానికి చెందిన గోపసి భిక్షం(59), అతడు ఆదివారం రోజున ఫంక్షన్ గురించి ఐటిపాముల గ్రామంలో గల తన బంధువుల ఇంటికి వచ్చాడు. సోమవారం రోజున ఉదయం తన గ్రామం వెళ్ళుట గురించి ఆటో నిమిత్తము రోడ్డు వెంట నడుచుకుంటూ వెళుచుండగా హైదరాబాద్ వైపు నుండి సూర్యాపేట వైపుకు వెళుతున్న కారు ఢీ కొట్టింది. దీంతో భిక్షం తలకు, కాళ్లు చేతులకు బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే చనిపోయినాడు. ఈ మేరకు అతని కుమారుడు గోపాసి సైదులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసుకొని ఎస్ఐ గారి పర్యవేక్షణలో దర్యాప్తు చేస్తున్నారని కట్టంగూర్ పోలీసులు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో ధనుర్మాసోత్సవాలు

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త*

ధనుర్మాసోత్స వాలను మండల కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహిస్తున్నారు.ప్రతి రోజు ప్రాతః, సంధ్యా సమయాలలో పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు.భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని గోదాదేవి కృపకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు తెలిపారు.



# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెతో పేరుకుపోతున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతున్న పలు సంఘాలు

*మునగాల డిసెంబర్ 23 ప్రభాతవార్త*



గత 14 రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న నిర్వహిస్తున్న సమ్మెతో క్షేత్రస్థాయిలో విద్యారంగంలో సమస్యలు పేరుకు పోతున్నాయి, దీంతో విద్యార్థి ఉపాధ్యాయ సంఘాలు తక్షణమే సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని డిమాండ్ చేస్తున్నారు, రేవంత్ రెడ్డి గత ఎన్నికలకు ముంద తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వెంటనే సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్య స్కరిస్తా మని ఇచ్చిన హామీ మేరకు తమ యొక్క ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని ఏకైక డిమాండతో సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేయడం జరుగుతుంది. సమ్మెలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తమకు ఉద్యోగ భద్రత కల్పించే జీవో వచ్చేవరకు విధుల్లో చేరేది లేదని సమగ్ర శిక్ష ఉద్యోగులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించ దంతో క్షేత్రస్థాయిలో విద్యా రంగంలో సమస్యలు పేరుకు పోతున్నాయి, అన్ని మండలాలలోమండల విద్యా వనరుల కేంద్రానికి తాళం వేసి 14 రోజులుగా పూర్తి స్థాయిలో సమ్మెకు దిగారు. అయినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాలేదు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఇచ్చిన మాట ప్రకారం అందరినీ రెగ్యులర్ చేయాలని మండల విద్యావనల కేంద్రంలోని ఉద్యోగులు డిమాండ్ చేశారు. లేదంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని వారు అన్నారు. ఇప్పటికీ ప్రభుత్వం మీద తమకు పూర్తి నమ్మకం ఉందని , గౌరవ ముఖ్యమంత్రి వెంటనే చొరువ తీసుకొని మా బతుకుల్లో మరియు మా జీవితాల్లో వెలుగు నింపుతాడని ఆశతోఉన్నారు. జూన్ 9వ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని మండల విద్యా వనరుల కేంద్రంలో పనిచేసే ఎంఐఎస్ కోఆర్డినేటర్, ఆర్పీలు , డేటా ఎంట్రీ ఆపరేటర్, మెసెంజర్ మరియు కేజీబీవీ టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది కోరుతున్నారు.

## గండిపడిన ప్రదేశాన్ని పరిశీలించిన అధికారులు

*నడిగూడెం, డిసెంబర్ 23, ప్రభాతవార్త*



మండలంలో ని కాగిత రామచంద్రపురం గ్రామ సమీపాన సాగర్ ఎడమ కాలువకు అక్టోబర్ నెలలో గండిపడింది. ఆ తర్వాత యుద్ధ ప్రాతిపదికపై గండి మరమ్మతు పనులు అధికారులు యుద్ధ ప్రాతిపదికపై చేయించారు. సాగర్ నిడమ కాలువ నీటిని తిరిగి విడుదల చేయించారు. ఆ తర్వాత ఎలాంటి ఇబ్బందులు ఏర్పడలేదు. సోమవారం ఎన్ఎస్పి చీఫ్ ఇంజనీర్ జి అనిల్ కుమార్, రమేష్ బాబు గండి పడిన ప్రదేశాన్ని పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. నీటి సరఫరా ఎలా జరుగుతుందో చూశారు. రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్పి అధికారులు శివ ధర్మ తేజ, రామ కిషోర్, రఘు, సత్యనారాయణ, సరిత, రామకృష్ణ, రాందాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నరసింహారావు బాబు అకాల మరణం బాధాకరం

**మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**



**మునగాల డిసెంబర్ 23 ప్రభాతవార్త** మండల పరిధిలోని గణపవరం గ్రామానికి చెందిన మాజీ సర్పంచి కొండపల్లి విజయమ్మ భర్త నరసింహారావు బాబు కొద్ది రోజుల క్రితం అనారోగ్యానికి గురై అకాల మృతి చెందడం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు . కుటుంబ సభ్యుల పరామర్శించి అనంతరం ఆయన మాట్లాడుతూ నరసింహా రావు మరణం బిఆర్ఎస్ పార్టీ కి గ్రామ అభివృద్ధికి తీరని లోటు అన్నారు . నివాసంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచి విజయమ్మ ని పరామర్శించి సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తాడువాయి సొసైటీ చైర్మన్ తొగరు సీతారాములు,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, నాగిరెడ్డి, అరుణప్రదీప్, సైదా, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**మండల వ్యవసాయ అధికారి బి రాజు**

**మునగాల డిసెంబరు 23 ప్రభాతవార్త** రాష్ట్రవ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు సేద్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి మంగళవారం ఏర్పాటు చేస్తున్న రైతు నేస్తం అవగాహన సదస్సు కార్యక్రమాన్ని రైతులు సద్వి నియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి రాజు కోరారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేడు మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదిక నందు వ్యవసాయ శాస్త్రవేత్తలతో రైతులకు జరిగే శిక్షణా కార్యక్రమంలో భాగంగా వరి కొయ్యలను కాల్చడం వల్ల జరిగే నష్టాలపై అంశం పై రైతు నేస్తం (వీడియో కాన్ఫరెన్స్ ),ఉ 10:00 గంటలకు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. మండలంలోని ఆసక్తి గల రైతులు వీడియో కాన్ఫరెన్స్ అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మందకోడిగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే

*మునగాల డిసెంబర్ 23 ప్రభాతవార్త*



మందకోడిగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే జరుగుతున్న సంఘటనమునగాల మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి వారి నుండి సర్వే ద్వారా పూర్తిస్థాయి వివరాలను నమోదు చేసే కార్య క్రమంలో గత నాలుగు రోజులుగా సర్వర్ సమస్యల కారణంగా వివరాల నమోదు లో జాప్యం జరుగుతుందని సర్వే సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, దరఖాస్తుదారుల ఇండ్ల వర్ధ సిగ్నల్ సరిగ్గా లేకపోవడం సైటు మురాయిస్తుండడంతో ఒక్కొక్క ఇంటి సర్వేకు గంట నుంచి గంటన్నర వరకు సమయం పడుతుందని సిబ్బంది వాపోతున్నారు, రోజుకు 50 మంది లబ్ధిదారుల వివరాలు నమోదు చేయాల్సి ఉండగా సర్వర్ సమస్యలతో 20 నుంచి 30 ఇండ్ల సర్వే నిర్వహించడానికి సమయం సరిపోవడం లేదు, మునగాల మండల కేంద్రంలో 1710 మంది దరఖాస్తు దారులు ఉండగా సోమవారం నాటికి 300 ఇండ్లు మాత్రమే పూర్తయినట్టు సిబ్బంది తెలిపారు. ఈనెల 25 నాటికి పూర్తి చేయాల్సిన సర్వే కాకపోవడంతో అర్హులైన లబ్ధిదారులు ఆందోళనకు గురవుతున్నారు

## ఘనంగా క్రీస్తు జన్మదిన వేడుకలు

**నార్కట్‌పల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త** ఈ నెల 25న జరుపుకునే క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రంలో చేతన పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలను వైభవంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా చిన్నారులు దేవదూతలుగా, సాంటాక్లాస్‌గా ఉత్తమ ప్రదర్శననిచ్చి ఆహుతులను ఆశర్చర్యపరిచారు.మంచి ప్రతిభ కనబరిచిన చిన్నారులకు బహుమతులను అందజేశారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపల్ పుచ్చకాయల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ భగవ ంతుని బిడ్డలమైన మనము ఎల్లప్పుడూ మంచి కార్యాలను పలువురికి మేలు చేస్తూ జవింఆచలని అన్నారు.యేసు ప్రభువు జవిత వృత్తాంతాన్ని స్కిట్‌ల ద్వారా ప్రదర్శించిన చిన్నారులను అభినందించారు.కార్యక్రమంలో నాగలక్ష్మి, మనోహర్, మంజుల, సన, కళ్యాణి, శోభ, మంజుల తదితరులు పాల్గొన్నారు.




## చెక్కు పంపిణీ


*నడిగూడెం, డిసెంబర్ 23, ప్రభాతవార్త.*



దీర్ఘకాలిక రుణముల లో భాగంగా లావూరి శ్రీనివాస్ అని సభ్యునికి పౌల్ట్రీ లోన్ 24.00 లక్షలుమంజూరి కాగా మొదటి దఫ్ఫాగా 7,20,000 చెక్కుని సోమవారం సింగిల్ విండో చైర్మన్ గోసుల రాజేష్ అందజేశారు. ఈకార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ స్వల్ప కాలిక రుణములు మరియు దీర్ఘకాలిక రుణములు అనగా గేదెలకు మరియు గొర్రెలకు సంఘం నుండి అందజేయుచున్నారు అని తెలిపినారు. అంతేగాకుండా సభ్యులకు అందు బాటులో యూరియా మరియు కాంప్లెక్స్ ఎరువులు ఉన్నట్లు తెలిపారు. రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం నందు సంఘ చైర్మన్ శ్రీ గోసుల రాజేష్ , వైస్ చైర్మన్ నాగిరెడ్డి సంధ్య రైతు సమన్వయ కమిటీ సభ్యులు నాగిరెడ్డి లింగారెడ్డి సంఘ కార్యదర్శి చిట్టీమళ్ళ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

*నడిగూడెం, డిసెంబర్ 23, ప్రభాతవార్త*



మండల పరిధిలోని నారాయణపురం, సిరిపురం గ్రామాలలో సోమ వారం సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం చేస్తూ తోటి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్న ప్రకృతి రైతులు నాగిరెడ్డి వెంకటరెడ్డి కవిత, వాసికర్ల శేషుకుమార్ లక్ష్మిప్రియ దంపతులను ఘనంగా సన్మానించారు. రైతులు ఆధునిక వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో రైతులు వీరా రెడ్డి, సైదులు, బుచ్చిరాములు, రాములు, వెంకయ్య సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మొలుగూరి గోపయ్య పాల్గొన్నారు.

## కళ్యాణ మండపానికి విరాళం

*నడిగూడెం, డిసెంబర్ 23, ప్రభాతవార్త*

నడిగూడెం శ్రీ కోదండ రామస్వామి దేవాలయాలకు అనుసంధానంగా నిర్మించుచున్న కళ్యాణమండపమునకు సూర్యాపేట పట్టణానికి చెందిన గజ్జి బాబు కుమారులు గజ్జి నవీన్ నీలిమ దంపతులు 10,116 రూపాయలు విరాళ ముగా ఇచ్చినారు. గజ్జి నాగేందర్ సుమలత దంపతులు 10,116 రూపా యలు విరాళంగా ఇచ్చారు. కోదండరామస్వామి దేవలయ కమిటీ అధ్యక్షులు భవిరిశెట్టి వెంకటరత్నం కార్యదర్శి కొండ వెంకట సత్య నారాయణ. .కోశాధికారి వందనపు సూర్యప్రకాశ్ రావు గజ్జి అప్పారావు. దివ్వెల శ్రీనివాసరావు కొండ దుర్గారావు బోనగిరి ఉపేందర్ నకిరికంటి నరసింహరావు దాతలను అభినందించారు. దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేయాలని కోరారు.



## మహీంద్రా ట్రాక్టర్స్ తోనే రైతులకు అత్యుత్తమ సేవలు

కొండ మల్లె పల్లి ప్రభాత వార్త డిసెంబర్ 23



మహీంద్రా ట్రాక్టర్స్ సర్వీస్ సెంటర్ కొండమల్లేపల్లి ఆథరైజ్డ్ డీలర్, మెకానిక్ శేఖర్ యాదవ్ రైతులకు అత్యుత్తమ సేవలు అందించడంలో మహీంద్రా ట్రాక్టర్స్ మొదటి స్థానంలో నిలిచిందని మహీంద్రా ట్రాక్టర్స్ కొండమల్లేపల్లి సర్వీస్ సెంటర్ ఆథరైజ్డ్ డీలర్, మెకానిక్ ముడిగ శేఖర్ యాదవ్ అన్నారు. సోమవారం కొండమల్లేపల్లి పట్టణంలోని మహీంద్రా అండ్ మహీంద్రా లక్ష్మీనరసింహ ట్రాక్టర్ మెకానికల్ వర్క్స్ అండ్ స్పేర్స్ సర్వీస్ సెంటర్ లో రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహీంద్రా ట్రాక్టర్స్ యజమానులు, మెకానిక్ లు, రైతులతో కలిసి కేక్ కట్ చేసి రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రైతు దినోత్సవాన్ని పురస్క రించుకొని మహీంద్రా అండ్ మహీంద్రా ట్రాక్టర్స్ కంపెనీ ఆధ్వర్యంలో ఈనెల 23, 24న అన్ని సర్వీస్ సెంటర్లలో నిర్వహిస్తున్న కిసాన్ సేవ సర్వీస్ క్యాంప్ లో భాగంగా కొండమల్లేపల్లి సర్వీస్ సెంటర్ లో కూడా నిపుణులైన టెక్నీషియన్స్ ద్వారా అందిస్తున్న సేవలను రైతులు, ట్రాక్టర్ యజ మానులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. రైతులకు ట్రాక్టర్స్ యజమాను లకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలు అందించ డమే లక్ష్యంగా మహీంద్రా అండ్ మహీంద్రా సెంటర్లు పని చేస్తాయన్నారు. రైతులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా మహీంద్రా ట్రాక్టర్స్ పనిచేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికే 40 లక్షలకు పైగా కష్టమర్లను సంతోష పరుస్తూ ముందుకు సాగుతున్న మహీంద్రా ట్రాక్టర్స్ యాజమాన్యానికి, విశేషంగా ఆదరిస్తున్న రైతులకు, ట్రాక్టర్స్ యజమాను లకు ఎప్పటికీ రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ మెకానిక్ లు వెంకటయ్య, శేఖర్ రెడ్డి, రాజు, సైదులు, అంజి, నాగరాజు, రైతులు, ట్రాక్టర్స్ యజమానులు గణేష్ నాయక్, పాపా నాయక్, మోతీలాల్, కృష్ణయ్య, సత్యనారాయణ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## చెర్వుఅన్నారంలో సెల్ టవర్ ఎక్కి ఆటో డ్రైవర్ హల్ చల్

**పోలీసుల హామీతో కిందికి దిగిన వైనం**



**కట్టంగూర్, డిసెంబర్ 23, ప్రభాతవార్త** పోలీసులు కేసు పెట్టిన పట్టించుకోవటం లేదని ఆరోపిస్తూ ఆటో డ్రైవర్ సెల్ టవర్ ఎక్కి సోమవారం సుమారు రెండు గంటల పాటు హల్ చల్ చేశాడు. ఇందుకు సంబంధించి మండలంలోని చెర్వుఅన్నారం గ్రామానికి చెందిన చిలుముల చింతాలు వృత్తి రీత్యా ఆటో డ్రైవర్. చింతాలు ఈనెల 20న సాయంత్రం ఆటో డ్రైవింగ్ చేస్తూ నకిరేకల్ నుంచి స్వగ్రామం బయలుదేరాడు. అదే సమయంలో నకిరేకల్ కు చెందిన ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంపై ఆటోకు ఎదురుగా (రాంగ్ రూట్లో) వెళుతుండటంతో ఆటో డ్రైవర్ సక్రమంగా వెళ్లమని మందలించాడు. దీంతో ఇరువురి మధ్య మాటలు పెరిగి ఘర్షణకు దారితీసింది. ద్విచక్ర వాహన దారుడు తన అనుచరులకు ఫోన్ చేసి పిలిపించి ఆటో డ్రైవర్ ను చితకబాదారు. దీంతో తీవ్ర గాయాలైన ఆటో డ్రైవర్ చింతాలు నకిరేకల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు చేసి నాలుగు రోజులు గడుస్తున్నా పోలీసులు పట్టించుకోవటం లేదని ఆరోపిస్తూ మండలంలోని అయిటిపాముల గ్రామ శివారులో జాతీయ రహదారి పక్కనే ఉన్న రిలయన్స్ సెల్ టవర్ ను ఎక్కాడు. విషయం తెలుసుకున్న కట్టంగూర్ ఎస్ ఐ రవీందర్ తన సిబ్బందితో కలిసి సెల్ టవర్ వద్దకు వెళ్లాడు. టవర్ పై నుంచే ఆటో డ్రైవర్ తనకు న్యాయం జరిగేంతవరకు కిందికు దిగనని పోలీసులకు రెండు గంటల పాటు చుక్కలు చూపించాడు. పోలీసులు టవర్ ఎక్కేందుకు ప్రయత్ని స్తుండగా చింతాలు కిందికి దూకి ఆత్మహత్య చేసుకొనే ప్రయత్నం చేశాడు. పోలీసులు న్యాయం చేస్తామని హామీ ఇవ్వటంతో ఆటో డ్రైవర్ కిందికి దిగాడు. పోలీసులు చింతాలును నకిరేకల్ పోలీసు స్టేషను పోలీసు వాహనం లో తరలించారు. దీంతో నకిరేకల్ సీఐ రాజశేఖర్ చింతాలును కొట్టిన వారిని పిలిపించి మాట్లాడారు. ఇరు వర్గాలు రాజీపడినట్లు సీఐ తెలిపారు.

## టిడిపితోనే బలహీనవర్గాలకు మేలు

కట్టంగూర్, డిసెంబర్ 23, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీతోనే బడుగు బలహీన వర్గాలకు మేలు చేకూరు తుందని తెలంగాణ తెలుగుదేశం పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్ చార్జి, హడ్ హక్ కమిటీ సభ్యులు యాతాకుల అంజయ్య, భువనగిరి పార్లమెంటు కమిటీ ప్రధాన కార్యదర్శి నూకల శ్రీధర్ రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో టీటీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మండలం యందు నిమ్మగోటి యాదయ్య, మల్లమ్మ తదితరులకు సభ్యత్వం అందజేశారు. ఈ కార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ కట్టంగూరు మండల పార్టీ మాజీ అధ్యక్షులు బూరుగు తిరుమలేష్ గౌడ్, రాష్ట్ర యస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గద్దపాటి వెంకటేశ్వర్లు, నకిరేకల్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు అంతటి రాములు గౌడ్, కట్టంగూరు మండల పార్టీ ప్రధాని కార్యదర్శి శ్రీపాద నందకుమార్, కట్టంగూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు మాదగోని రామక్రిష్ణ, పల్లె సత్తయ్య, నిమ్మగోటి యాదయ్య పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవం

నార్కట్‌పల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త



గణిత శాస్త్ర ప్రావీణ్యుడు శ్రీనివాస రామానుజం జయంతిని పురస్క రించుకుని మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం గణిత విభాగం ఆధ్వర్యంలో ఆ విభాగాధిపతి డా॥మద్దిలేటి పసుపుల అధ్యక్షతన గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయిన సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డా॥ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ గణిత దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యాన్ని వివరించారు.గణితం అన్ని రంగాల్లో ముఖ్యమైనదని, విద్యార్థులు గణితాన్ని ఇష్టపడి చదవాలని అందరిక గణితం పట్ల ఆసక్తిని కలిగించాలని అన్నారు.గణిత విభాగ అచార్యులు డా॥జి.ఉపేందర్ రెడ్డి, డా॥మద్దిలేటిలు ఈ నెల 13 నుండి 15 వరకు నేపాల్ దేశంలోని ఖాట్మండు ప్రాంతంలో త్రిబుల్ వన్ యునివర్సిటీలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో పాల్గొని తమ పరిశోధనా పత్రాలను సమర్పించినందుకు ఎంజియు ఉపకులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్ , రిజిస్ట్రార్ అలువాల రవిలు వారిని అభినందించారు.తమకు అంతర్జాతీయ సదస్సులో పాల్గొనేందుకు పంపిన ఎంజియు ఉపకులపతి, రిజిస్ట్రార్‌లకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో డా॥మవతి, ఏ.శ్రీనివాస్, ఎన్.కిరణ్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లేస్మెంట్ డ్రైవ్‌లను సద్వినియోగపరుచుకోవాలి

నార్కట్‌పల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త



మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసే ప్లేస్మెంట్ డ్రైవ్‌లను నిరుద్యోగ యువత, విద్యార్థులు సద్వినియోగపరుచుకోవాలని ఎంజియు ఉపకులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్ అన్నారు.సోమవారం ఎంజియు ప్లేస్మెంట్ సెల్ , డాక్టర్ రెడ్డిస్ ల్యాబ్ హైదరాబాదు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్లేస్మెంట్ డ్రైవ్‌ను ఆయన ప్రారంభించి పరిశీలించారు.సెంట్రల్ హెచ్ఆర్ డా॥మోహన్ రావు సూచనల మేరకు ఇంటర్మీడియేట్ , డిగ్రీ పాస్ అయిన అమ్మాయిలకు అద్భుత అవకాశాలు ఇచ్చారు.రాత పరీక్ష , ఇంటర్వ్యూ ఆధారంగా ఉద్యోగ అవకాశాలు కల్పించారు.మొత్తం 100 మందికి గాను 42 మంది ఉద్యోగాలను పొందారు.మున్ముందు ఇటువంటి కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగపరుచుకోవాలని ప్లేస్మెంట్ డైరెక్టర్ డా॥వై.ప్రశాంతి తెలిపారు.

## ఘనంగా హనుమద్గాయత్రి మహా యజ్ఞం

నార్కట్‌పల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ హనుమద్గాయత్రి యజ్ఞం ఆలయ ప్రధానార్చకులు గుండెపూడి జానకిరామశర్మ, ఉత్తరపల్లి నరసింహాచార్యులు మరియు గురుస్వాములు అనంతుల నాగరాజుల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమాలలో భాగంగా గణపతి పూజ, పుణ్యాహవాచనం, దక్ష కంకణాలు, నవగ్రహ మండపారాధన, శ్రీఆంజనేయ స్వామి సింధూర , పంచాయమృతాభిషేకములు, నూతన వస్త్రాలంకరణ, శతనామావళి పూజ, శ్రీ హనుమద్గాయత్రి యజ్ఞం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అనంతరం కీ॥శే బండారు శ్రీనివాస్ జ్ఞాపకార్థం సారికా టెక్స్‌టైల్స్ నిర్వాహకులు బండారు గణేష్ దాతృత్వంతో భక్తులకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో అర్చకులు గుండెపూడి కార్తిక్, ఉత్తరపల్లి మణికంఠ చార్యులు, నడింపల్లి శ్రవణ్, మాజీ సర్పంచ్ స్రవంతి, వెంకన్న, కానేకూరి సంతోష్, బానాల భాస్కర్‌రెడ్డి, నడిపల్లి నరేష్, దూదిమెట్ల సత్తయ్య, సాగర్ల వెంకన్న, పాల్వాయి భాస్కరరావు, వడ్డెగోని నర్సింహ్మా, పుల్లెంల మహేశ్, వడ్డెగోని రామలింగం, గుంటోజు రమేష్, కోడిమాల జానకి రాములు, పోలగోని నరేష్, బోడ ప్రవీణ్, తమ్మాపల్లి రాజశేఖర్, భక్తులు అధిక సంఖ్యలో పూజాది కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి పథకంను సద్వినియోగం చేసుకోవాలి



**చిట్యాల రూరల్, డిసెంబర్ 23, ప్రభాతవార్త :** మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళ శక్తి పథకంతో ఆర్థిక చేయూతనందించి ప్రోత్సహిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని డీఆర్డీఏ పీడీ శేఖర్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని తాళ్లవెల్లంల గ్రామంలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మంజూరైన పాడి గేదెల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన సోమవారం ప్రారంభించి మాట్లాడారు. చిట్యాల మండలానికి 26 పాడి గేదెలకు 13 మంజూరయ్యాయని మిగిలినవి రెండో విడతలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఒక్కో గేదెకు రూ. లక్ష బీమా సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. ఒకటి కంటే ఎక్కువ గేదెలు ఉన్న రైతులకు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా షెడ్లును మంజూరు చేయిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం పద్మ, ఏపీవో వనం శ్రీలత, ఎంపీవో సత్యనారాయణ, సీసీలు, వీవోఏ, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభల గోడ పత్రి ఆవిష్కరణ


మోతె,డిసెంబర్23,ప్రభాతవార్త:

నల్లగొండలో డిసెంబర్ 28నుంచి 30 వరకు జరిగే టిఎస్ యుటిఎఫ్ 6వ రాష్ట్ర మహా సభల గోడ పత్రికను మోతె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శోభబాయి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి జి.వెంకటయ్య ,జిల్లా కార్యదర్శి లాలు మాట్లాడుతూ నల్లగొండలో జరిగే టిఎస్ యుటిఎఫ్ 6వ రాష్ట్ర మహాసభలలో జరిగేఉపాధ్యాయుల మహాప్రదర్శన,విద్యాసదస్సులలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.విద్యారంగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టిఎస్ యుటిఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఏలె సీనయ్య,మండల ప్రధాన కార్యదర్శి డి.నరేందర్,మండల నాయకులు కె.సాయి శ్యామ్,ఎం.యాదయ్య,డి.శ్రీనివాస్,జి.కవిత, ఉషారాణి,ఎండి.పాజాదిబేగం,ఎన్.లక్ష్మీనారాయణ,బి.ఉప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ మార్గంతోనే హింసను జయించాలి

...డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి

**మునుగోడు,డిసెంబర్23,ప్రభాతవార్త:** సమాజంలో హింసను ప్రేమ మార్గంతోనే జయించి ప్రజలంతా అహింసామార్గంలో నడవాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని సత్యఫంక్షన్‌హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో భాగంగా క్రిస్మస్ ప్రేమవిందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏసుక్రీస్తు కృపవల్ల రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రివర్గంలో చోటు దక్కాలని అన్నారు.మండలంలో క్రైస్తవుల సమస్యలు స్మశానవాటిక,కమ్యూనిటీ హాల్



తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.తదనంతరం కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీ మణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చండూరు ఆర్డీవో శ్రీదేవి, తహసీల్దార్ ఎం.నరేందర్,ఇంచార్జ్ ఎంపిడివో ఎం.విజయ భాస్కర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నాగరాజు,వివిధ చర్చ్ పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల స్థలాన్ని ఆక్రమించినవారిపై చర్యలు తీసుకోవాలి

...గ్రామస్తుల వినతి



**చండూరు రూరల్,డిసెంబర్23,ప్రభాతవార్త:** మండలంలోని బంగారిగడ్డ గ్రామంలో 2007 సంవత్సరంలో ప్రభుత్వం బంగారిగడ్డ శివారు సర్వే నెంబర్24లో గల భూమిని ఖరీదు చేసిన ఇల్లు లేని నిరుపేదలకు పట్టాలు ఇవ్వడం జరిగింది.కాగా అట్టి భూమిలో కొందరు వ్యక్తులు అక్రమంగా రేకుల షెడ్ వేసి చర్చి నిర్మాణం చేశారని,అంతేకాకుండా చుట్టపక్కల ఉన్న ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ నిరుపేదలను మాయమాటలు చెప్పి మత మార్పిడీకి ప్రోత్సహిస్తున్నారని ,సదరు వ్యక్తులకు గ్రామస్తులకు ఎటువంటి సంబందం లేదని గ్రామస్తులు తెలిపారు.సదరు వ్యక్తులపై చట్టపమైన చర్యలు తీసుకోవాలని చండూరు రెవెన్యూ డివిజనల్ అధికారికి, తహసీల్దార్‌కు సోమవారం గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు స్థానిక బిజెపి నాయకులు కోమటి వీరేశం,ముదిగొండ ఆంజనేయులు, నకిరేకంటి లింగస్వామి,పిన్నింటి నరేందర్‌రెడ్డి, భూతరాజు శ్రీహరి, మాదగోని నాగార్జున,భూతరాజు స్వామి,నలపరాజు యాదగిరి,పేర్ల గణేష్, నలపరాజు సత్తయ్య, ఇరిగి శివ,నిమ్మల వెంకన్న, పల్లె వెంకటేశం, జక్కలి మల్లయ్య,ఇడికూడ మోహన్, బోయపల్లి సాయి కుమార్,జక్కలి సందీప్, శరత్, సాయి, గణేష్, లోకేష్, ఉదయ్, శివ, వినయ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లెక్సీ ప్రింటర్స్ ఐక్యత వర్ధిల్లాలి

..జిల్లా అధ్యక్షులు జగన్నాథం

**చండూరు,డిసెంబర్23,ప్రభాతవార్త:**

మునుగోడు నియోజకవర్గం చండూరు మండల డివిజన్ పరిధిలోని ఫ్లెక్సీ ప్రింటర్స్ యజమానులు చండూరులో సోమవారం సమావేశం నిర్వహించారు.తెంగాణ ఫ్లెక్సీ ప్రింటర్స్ అండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు చిలుకూరి జగన్నాథం అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్లెక్సీ బ్యానర్ల తయారీ ముడి సరుకుల ధరలు పెరిగిన కారణంగా ఫ్లెక్సీ ప్రింటర్స్ యజమానులు పెంచిన ధరలకు అనుగుణంగా కస్టమర్లు సహకరించాలని కోరారు. ఫ్లెక్సీ ప్రింటర్స్‌యజమానులంతా ఐక్యంగా ఉండి సమాజంలో ఆదర్శంగా నిలవాలని సూచించారు.మనమంతా ఐక్యంగా ఉండి ఫ్లెక్సీ



ప్రింటర్‌ల మనుగడను కాపాడుకోవాలని కోరారు.అనంతరం చండూరు డివిజన్ పరిధిలోని ఫ్లెక్సీ ప్రింటర్స్ యజమానులు జిల్లా అధ్యక్షులు జగన్నాథం ను సన్మానించారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు సురేష్, అశోక్ కుమార్, ఆంజనేయులు, లక్ష్మణ్, నవీన్, శ్రీను, గిరి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించడమే లక్ష్యం





..ఎమ్మెల్యే బాలు నాయక్

**చింతపల్లి,డిసెంబర్23,ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యసేవలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో 108 వాహనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలు,ఇతర ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను ఆసుపత్రులకు చేర్చేందుకు 108 వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ప్రస్తుతం ఉన్న వాహనాలు పాతబడి పోవడంతో తరచుగా మొరాయిస్తుడంవల్ల అత్యవసర వైద్య సేవలను అందించలేక పోవడంతో తిరిగి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా వైద్య సేవలను అందించేందుకు కొత్త వాహనాలను విడుదల చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ శ్రీదేవి,డాక్టర్ ఇక్బాల్, మాల్ మార్కెట్ కమిటి చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మాజి ఎంపిపి భవాని పవన్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు నాగ భూషణం, ముచ్చర్ల యాదగరి,దాసరి శ్రీనివాస్‌యాదవ్,మాజి వైస్ ఎంపిపి యాదిగౌడ్, పిఏసిఎస్ చైర్మన్ వెంకటయ్య,మాజి ఎంపిటిసీలు వెంకట్ నర్సింహారెడ్డి, కాసారపు శ్రీను,నర్సింహా, మాజి కోఆప్షన్ సభ్యులు రియాజ్ పాషా, జహంగీర్, కాయితి జితేందర్‌రెడ్డి,గుండ్లపల్లి నర్సింహారెడ్డి,పూల్ సింగ్,పురుషోత్తంరెడ్డి,రాములు,కొండల్ యాదవ్,దాసరి రాజు,బైకం రాములు,మెండ వెంకటయ్య,శేఖర్,వైద్యసిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయుడికి సన్మానం

**అడ్డగూడూరు, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** మండలంలోని జానకీపురం నుండి బదిలీపై వెళ్లిన నల్ల స్వామి ఉపాధ్యాయులకి సహోపాధ్యాయులు సోమవారం ఘనంగా సన్మానం చేశారు. వీరి సేవలను కొనియాడారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, ఉపాధ్యాయులు హకీమ్, సైదులు, సోమేశ్వర్, యాదగిరి వెంకటేశ్వర్లు ఏక స్వామి ఉమాదేవి, నాగరాజు గ్రామస్తులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




# క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎంపిడివో



**మర్రిగూడ,డిసెంబర్23,ప్రభాతవార్త** క్రిస్మస్ పండుగను క్రైస్తవ సోదర సోదరీమణులు ఆనందంగా జరుపుకోవాలని ఎంపిడివో జిసి మున్నయ్య అన్నారు.మండల కేంద్రంలోని చర్చిలో మండలంలోని క్రైస్తవ సోదరులకు సోమవారం అధికారులు క్రిస్మస్ విందును ఏర్పాటు చేశారు.ఎంపిడివో జిసి మున్నయ్య, డిప్యూటీ తహసీల్దార్ తారక రామన్ వేడుకల్లో పాల్గొని పాస్టర్లతో కలిసి క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. అనంతరం క్రైస్తవులను ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్ల సంఘం మండల అధ్యక్షుడు గ్యార ప్రకాష్,పాస్టర్లు ఈదఅబ్రహం,క్రుపావరం, పి.ప్రకాష్, ఎ.అబ్రహం,అనన్యాపాల్‌రాజ్, అర్నాల్డ్ ,సుధాకర్,జోసెఫ్ పాల్గొన్నారు.

# టిఎస్ యుటిఎఫ్ మహాసభలను జయప్రదం చేయండి

..కాశిరెడ్డి కృష్ణారెడ్డి



**చింతపల్లి,డిసెంబర్23,ప్రభాతవార్త** టిఎస్ యుటిఎఫ్ 6వ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని టిఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి కోరారు.సోమవారం మండల కేంద్రంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లా కేంద్రం లక్ష్మి గార్డెన్స్ ఈ నెల 28,29,30 తేదీల్లో జరుగు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలన్నారు.ముఖ్య అతిథిలుగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి,యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య, ప్రధాన కార్యదర్శి చావ రవి,విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళి పాల్గొంటారని తెలిపారు.ఈ నెల 28వ తేదీన విద్యాసదస్సులో భారత ఆర్థిక వ్యవస్థలో మద్యతరగతి ప్రజలకు ఏమి జరుగుతుంది అనే అంశంపై ప్రొ.కె.నాగేశ్వర్ ప్రసంగం ఉంటుందన్నారు.అనంతరం సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. చింతపల్లి, మర్రిగూడ, ఘట్టుప్పల్ మండలాల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. మండల ప్రధాన కార్యదర్శి ముసుగు ఆనంద్‌బాబు, సీనియర్ నాయకులు బద్దెల కృష్ణయ్య, పాఠశాల ఉపాధ్యాయులు వాణి కుమారి, శ్రీలత, భాగ్యలక్ష్మి, సువర్ణ, సుమలత, ఎన్.వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# నేరడ వాసి డాక్టర్ యాదగిరికి పీఆర్ఎస్ఐ జాతీయ అవార్డు

**చిట్యాల రూరల్, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని నేరడ గ్రామానికి చెందిన పీఆర్ఎస్ఐ ఛాప్టర్ కార్యదర్శి డాక్టర్ కంభంపాటి యాదగిరి ప్రజా సంబంధాల రంగంలో సుదీర్ఘ కాలంగా చేస్తున్న కృషికిగానూ పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పీఆర్ఎస్ఐ) జాతీయ అవార్డు లభించింది. ఛత్తీస్ గఢ్ లోని రాయ్ పూర్ లో ఆదివారం 46వ అఖిల భారత పీఆర్ఎస్ఐ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛత్తీస్ గఢ్ ఉపముఖ్యమంత్రి అరుణ్ సాహు చేతుల మీదుగా ఆయన అవార్డును అందుకున్నారు. హైదరాబాద్ ఛాప్టర్ పీఆర్ఎస్ఐని అనేక రంగాల్లో విస్తృతీకరించి అభివృద్ధి పరచడంలో ఉత్తమ నాయకత్వంతో పాటు కీలక పాత్రను నిర్వహించినందుకు ఉత్తమ కార్యదర్శిగా ఈ అవార్డు దక్కిందని తెలిపారు. ఈయన ప్రస్తుతం హైద్రాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా, ఇంఛార్జ్ విభాగాధిపతిగా విధులు నిర్వహిస్తున్నారు. అంబేద్కర్ విశ్వ విద్యాలయం జర్నలిజం శాఖలో అధ్యాపకులుగా చేరారు. డిగ్రీ, పీజీ స్థాయిలలో జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్, ప్రజా సంబంధాల కోర్సుల ప్రామాణికతను విస్తృత స్థాయిలో పెంచేందుకు ఎంతగానో కృషి చేశారు. యాదగిరికి జాతీయ అవార్డు రావడం పట్ల ఆయన స్వగ్రామమైన నేరడ గ్రామానికి చెందిన పలువురు హర్షం వ్యక్తం చేశారు. పీఆర్ఎస్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అజిత్ పాఠక్, కార్యదర్శి డాక్టర్ పీఎల్ కే మూర్తి, హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ డాక్టర్ రాము పాల్గొన్నారు. జాతీయ అవార్డు గ్రహీత యాదగిరికి అభినందనలు పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పీఆర్ఎస్ఐ) జాతీయ అవార్డు అందుకున్న డాక్టర్ కంభంపాటి యాదగిరిని సోమవారం అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఫ్యాకల్టీ ఆఫ్ సోషల్ సైన్సస్ డీన్ ప్రొఫెసర్ వడ్డాణం శ్రీనివాసరావుతో పాటు ప్రజా సంబంధాల రంగ ప్రముఖులు, జర్నలిజం శాఖల ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు, మిత్రులు అభినందనలు తెలిపారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

## ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 23** సోమవారం నాడు నకరికల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద నకిరేకల్ మండలానికి సంబంధించిన 83 మందికి మంజూరైన కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ఈరోజు 83 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. 7, లక్షల కోట్ల అప్పులు చేసిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కింది ఔటర్ రింగ్ రోడ్డును 30 సంవత్సరాలు అమ్మేసి డబ్బులు దోచుకున్నారు కాంగ్రెస్ ఇచ్చిన తెలంగాణలో 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఇంటికో ఉద్యోగం అని ఏ ఉద్యోగం ఇవ్వలేదు. ఈరోజు ముఖ్యమంత్రి మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తూ గ్యాస్ సిలిండర్ మీద రాయితీ ఇస్తూ 200 యూనిట్ల వరకు కరెంటు ఉచితంగా ఇస్తున్నాం సంక్రాంతిలోగా రైతు భరోసా ఇస్తాం ఈ రేసింగ్ అనే కారు రేసింగ్ పెట్టి కేటీఆర్ 55 కోట్ల రూపాయలు ప్రభుత్వ సొమ్మును దోచుకున్నాడు 20 లక్షల ఎకరాలకు పార్టీలో పెట్టి రైతులను ఇబ్బందులు పెట్టారు ఇప్పుడు ధరణి పోయి గోమాత వచ్చింది. దీనితో రైతుల కష్టాలు తీరని ఉన్నాయి. ముఖ్యమంత్రి ఆలోచించి ప్రతి నియోజకవర్గంలో 30



ఎకరాల్లో 200 కోట్లు పెట్టి ఒకే చోట గురుకుల పాఠశాలలో నిర్మాణం చేపడుతున్నాం. గతంలో కళ్యాణ లక్ష్మి సంతకం కోసం ఆ నాయకుడు వద్దకు వెళ్తేనే తిప్పి తిప్పి సంతకం పెట్టేది ఎమ్మెల్యే అంటే ప్రజలకు అందుబాటులో ఉండేలా ఉండాలి ఇప్పుడు అవసరం మీకు లేకుండా మీ మండలం ఎమ్మార్వో ఆఫీస్ లో మీ దరఖాస్తు మీ దరఖాస్తు ఇచ్చే సౌకర్యం కల్పించడం ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ రజిత శ్రీనివాస్ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి స్థానిక కౌన్సిలర్లు అధికారులు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# సంధ్యా థియేటర్ ఘటనలో మృతి చెందిన రేవతి కుటుంబానికి న్యాయం చేయాలి

## రాష్ట్ర నాయకులు కొమ్మనబోయిన సైదులు యాదవ్



**నకిరేకల్ ప్రభాతవార్త** డిసెంబర్ 23ఈ సందర్భంగా నకిరేకల్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సంధ్యా థియేటర్ పుష్ప 2 సినిమా బెనిఫిట్ షో సందర్భంగా తొక్కిసలాటలో రేవతి కుటుంబానికి విళీగ। తర పున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. మన తెలంగాణ శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మృతి చెందిన కుటుంబాన్ని ఇంత వరకు సినిమా హీరో అల్లు అర్జున్ పరామర్శించలేదు మరియు వారి కుమారుడై నటువంటి శ్రీ తేజ ని ప్రాణపాయ స్థితి లో ఉన్నటువంటి అతనిని ఇంతవరకు పరమర్శించలేదు. ఒక్కరోజు ఒక్కరోజు జైలుకు పోయి వచ్చినా సినీ హీరో అల్లు అర్జున్ మాత్రం సినిమా ఇండస్ట్రీ మొత్తం కూడా మొత్తం కూడా పరామర్శించడం జరిగింది. ఘటనలో మృతి చెందిన రేవతి కుటుంబాన్ని మరియు ఆమె కుమారుడు శ్రీ తేజ ని గాని ఇంతవరకు ఎవరు కూడా పరామర్శించలేదు . తప్పు చేసిన వారి పట్ల చట్టం తన పనిని తాను చేసుకుంటూ పోతుంది అని ముఖ్యమంత్రి చెప్పడం జరిగింది. కానీ నిన్న సినీ హీరో అల్లు అర్జున్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నా తప్పులు ఏమి లేదు నన్ను అనవసరంగా బదనాం చేస్తున్నారని విడ్డూరంగా మాట్లాడడం చాలా బాధాకరం అని వారు తెలిపారు. చనిపోయిన కుటుంబాన్ని ఇంతవరకు పరామర్శించలేదు. మానవత్వం లేని సినీ హీరో పట్ల సానుభూతి చూస్తున్నారు చనిపోయిన రేవతి కుటుంబానికి పూర్తి బాధ్యత వహిస్తూ నష్టపరిహారం వెంటనే చెల్లించాలని మేము డిమాండ్ చేస్తా ఉన్నాం. ప్రతిపక్ష పార్టీ అయినటువంటి బీఆర్ఎస్ తెలంగాణ ప్రజా ప్రభుత్వాన్ని అనవసరంగా ప్రజలలో అప్రతిష్ట పాలు చేసే కార్యక్రమానికి పునునుకుందని వారు తెలిపారు. సినిమా హీరో మీద ఉన్న ప్రేమ చనిపోయిన రేవతి కుటుంబానికి గాని, హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ప్రాణపాయ పరిస్థితిలో ఉన్న శ్రీ తేజ పట్ల మాన వత్వం లేకపోవడం చాలా దుర్మార్గమైన చర్యని వారు తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వాన్ని తీసుకున్న సంక్షేమ కార్యక్రమాలు కావచ్చు,ప్రజల సౌకర్యార్థం కోసం బిల్లులు పెట్టినారు. ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలలో ప్రభుత్వం మీద విశ్వాసం కోల్పోయే విధంగా దుష్ప్రచారం చేస్తున్నారు ఇది వారికి తగదని వారు హితవు పలికారు.ప్రజల కోసం పనిచేస్తుందని ప్రజల పక్షాన పోరాడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అంజన్ కుమార్,యూత్ కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ, మహేష్, నకిరేకల్ మండలం విళీగ్గి ఉపాధ్యక్షులు గణేష్, అనుముల శ్రీకాంత్ ,సింహాద్రి, బండి శీను, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ



**నకిరేకల్ ప్రభాతవార్త 23** కేతపల్లి మండలం ఇను పాముల గ్రామంలో శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ సోమవారం నాడు మాజీ సర్పంచ్ జాల వెంకట్ రెడ్డి జాల స్వప్న దంపతుల ఇంట్లో అంగరంగ వైభవంగా నిర్వహించారు గ్రామంలో ప్రజలందరూ మరియు స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజలో భాగంగా గురు స్వాములు ఆరాల వెంకన్న స్వామి కానుగు తిరుమలేశ్ స్వామి గోపిశెట్టి గిరి స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి శ్రీ గణపతి పూజ సుబ్రహ్మణ్య స్వామి పూజ అమ్మవారి పూజ అనంతరం అయ్యప్ప స్వామి 18 రకాల అభిషేకాలు నిర్వహించి పడిన వెలిగించి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం మంగళహారతి ధూప దీప నైవేద్య కార్యక్రమాలు నిర్వహించారు అయ్యప్ప నామస్మరణతో ఇనుపాముల గ్రామం అంత మారు మోగింది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు గ్రామస్తులందరూ సామూహికంగా నిర్వహించే పడిపూజ లో గ్రామం అంతా పాల్గొన్నారు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో జీవనాన్ని సాధించాలని ఆ హరిహర పుత్రుని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ రఘునందన్ రెడ్డి గురు స్వాములు శేషరాజుపల్లి వీరస్వామి కిరణ్ స్వామి శ్రీనివాస్ రెడ్డి స్వామి బొప్పిడి కృష్ణారెడ్డి స్వామి లక్ష్మీకాంత్ స్వామి లింగరాజ్ స్వామి సంజీవరెడ్డి స్వామి రమేష్ స్వామి కాను తిరుమలేశా స్వామి పుట్ట శంకర్ స్వామి కుంభం రవి స్వామి పందిరి పరశురాముడు స్వామి పాల్వాయి శ్రీనివాస్ రెడ్డి స్వామి

# గీత కార్మికుల జిల్లా ప్రధాన కార్యదర్శిగా మారగోని రమేష్ గౌడ్

చిట్యాల, డిసెంబర్ 23, ప్రభాతవార్త



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గీత కార్మికుల సంగం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కమిటీని నియామకం జరిగింది. జిల్లా అధ్యక్షునిగా జనగాం రవీందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా మారగోని రమేష్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్రస్థాయి అధ్యక్షులు పరశురాం గౌడ్, పరిటాల రవి గౌడ్, కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, రేగులగడ్డ నరసింహ గౌడ్, కొంపెల్లి శ్రీనివాస్ గౌడ్, కాసుల సత్యనారాయణ గౌడ్, పంతంగి వెంకన్న గౌడ్, బొడ్డు శంకర్ గౌడ్, కళ్లెం నరేందర్ గౌడ్, నాతి శ్రీకాంత్ గౌడ్, పల్లె వెంకన్న గౌడ్, కొమ్మగోని కృష్ణ గౌడ్, మేకల సురేష్ గౌడ్, పంతంగి శ్రీకాంత్ గౌడ్, ముద్దగోని హరికృష్ణ గౌడ్ తదతరులు ఉన్నారు.




# శకుంతల ఫంక్షన్ హాల్ లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

## వేడుకల్లో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్ ప్రభాతవార్త డిసెంబర్ 23** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకలో భాగంగా నకిరేకల్ పట్టణంలోని శకుంతల పంక్షన్ హాల్ లో నకిరేకల్, కేతేపల్లి మండలాలకు చెందిన క్రిస్మస్ సోదరులు నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్ని కేకు, కట్ చేసి క్రైస్తవ సోదరులందరికీ ముందస్తు గా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం క్రైస్తవ సోదరులతో కలిసి భోజనం చేసిన., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజులమాధవ్ రెడ్డి, అధికారులు కేతపల్లి ఎమ్మార్వో మధుసూదన్ రెడ్డి నాలుగో వార్డ్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ స్థానిక కౌన్సిలర్లు క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు..

# జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రైతులకు సన్మానం

చిట్యాల, డిసెంబర్ 23, ప్రభాతవార్త



జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా మండలంలో ఉన్న ఆదర్శ రైతులు జాతీయస్థాయి సేంద్రియ వ్యవసాయంలో కృషిచేసిన జాతీయ స్థాయి అవార్డు గ్రహీత మోర్సు గూడెం కి చెందిన పిసాటి సత్తిరెడ్డి, రాష్ట్ర స్థాయి కృషి రత్న అవార్డు గ్రహీతలు కన్నబోయిన మహాలింగం, కొనతం సత్తిరెడ్డి లను గ్రీన్ గ్రో పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, పాఠశాల ఏవో పోల గోవర్ధన్, ఉపాధ్యాయిని పాల్గొన్నారు.

# అమరులకు గుర్తింపు నివ్వాలి



**నార్కట్‌పల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త** తెలంగాణ కోసం అమరులైన కుటుంబాలకు, పెరాడిన ఉద్యమకారులకు గుర్తింపు కార్డు, ఉచిత బస్సు సౌకర్యం, ఇరువైఐదు వేల పింఛన్, ఇందిరమ్మ ఇళ్ళల్లో మొదటి ప్రాధాన్యత కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి పత్రాన్ని అందించారు తెలంగాణ ఉద్యమకారులు.ఆరుగ్యారంటీలలో భాగంగా తెలంగాణ ఉద్యకారులకు 250 గజాల భూమితో పాటు, ఇంటి స్థలం, 10 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం కోసం చేయూతనివ్వాలని కోరారు.కార్యక్రమంలో మిర్యాల సైదులు చండియా, అంతటి రవి, పంజాల రాజు, పాలకూరి సైదులు, గట్టిగుండ్ల నరేష్, రమేష్, కత్తుల దాసు, అమ్మద్ పటేల్, ఎండి యూనిస్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించాలి

**నల్గొండ జిల్లా ఓటరు జాబితా పరిశీలకురాలు, రాష్ట్ర బీసీ వెల్ఫేర్ కమిషనర్ బి. బాలమాయాదేవి**

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 23 సోమవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ప్రత్యేక ఓటరు జాబితా పై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,అదనపు కలెక్టర్ ,ఆర్డీవోలు, తహసిల్దారులతో సమీక్షించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ పై నిర్వహించే సమావేశాలనన్నింటిని వెబ్ సైట్ లో ఉంచాలని చెప్పారు. ఫోటో ఓటరు గుర్తింపు కార్డులు చాలా ముఖ్యమని, కార్డులు నాణ్యతగా ఉండేలా చూసుకోవాలని, కార్డులలో ఒకరి ఫోటో బదులు ఇంకొకరి ఫోటో రాకుండా జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశిస్తూ మాదిరి ఫోటో ఓటరు గుర్తింపు కార్డును పరిశీలించారు. ఓటరు జాబితా లో ఎలాంటి తప్పులు లేకుండా పోలింగ్ కేంద్రం వారిగా పరిశీలన చేయాలని, ముఖ్యంగా ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జనవరి 6 ,2025 న తుది ఓటరు జాబితా ప్రచురించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాపై వచ్చిన అభ్యంతరాలు, వాటి పరిష్కారం తదిత అంశాలపై ఆమె సమీక్షించారు. పిడబ్ల్యుడి మార్కింగ్స్ జాగ్రత్తగా చేయాలని ,అదే విధంగా గత సంవత్సరం గుర్తించిన చనిపోయిన అన్ని కేసులను ఎన్నికల ప్రకటన వల్ల తొలగించలేకపోయామని అలాంటివి ఈ విడత పూర్తిగా తొలగించాలని అన్నారు .ఎక్కడైనా ఎక్కువ మొత్తంలో ఓటరు జాబితా సవరణ దరఖాస్తులు వచ్చినట్లయితే





అలాంటి వాటిపై ప్రత్యేక దృష్టికి కేంద్రీకరించాలని, చనిపోయిన కేసుల తొలగింపుపై మరింత దృష్టి సారించాలని చెప్పారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ,తుది జాబితా తయారు లో భాగంగా పోలింగ్ కేంద్రాల వారిగా తనిఖీ చేస్తున్నా మని, అలాగే ఓటరు జాబితాలో తొలగింపులు, మార్పులు, చేర్పులపై తనతో పాటు, డిఆర్ఓ సైతం పరిశీలన చేయడం జరుగుతున్నదని తెలిపారు.ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటరు జాబితాపై అభ్యంతరాల స్వీకరణ, ప్రత్యేక ప్రచార దినాల నిర్వహణ, తదితర అన్ని అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగిందని ఆమె వెల్లడించారు. ముసాయిదా ఓటరు జాబితా ప్రకారం జిల్లాలో 7 లక్షల 40971 మంది పురుష ఓటర్లు,7 లక్షల 61105 మంది మహిళ ఓటర్లు,127 మంది ట్రాన్స్ జెండర్లు, మొత్తం 15 లక్షల 2203 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఫోటో ఓటరు గుర్తింపు కార్డుల తయారీ తుది జాబితా తయారీకి సంబంధించి అన్ని జాగ్రత్తలు తీసు కుంటున్నా మని ఆమె ఓటర్ జాబితా పరిశీలకు రాలికి వెల్లడించారు.అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్ఓ అమరేందర్, ఆర్డీవోలు ఎస్. రమణారెడ్డి, వై. అశోక్ రెడ్డి, వెంకటేశ్వర్లు ,సంబంధిత తహసిల్దార్లు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

# బీసీ సంక్షేమ హాస్టల్లో మెనూను తు.చా తప్పకుండా అమలు చేయాలి

**వసతి గృహాలు శుభ్రంగా ఉండాలి**

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బి.బాలమాయ దేవి**

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 23 సోమవారం ఆమె నల్గొండ జిల్లా పర్యటన సందర్భంగా నల్గొండ పట్టణంలోని బాలికల కళాశాల వసతి గృహాన్ని ,బాలుర కళాశాల వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసి వంట గదులను, డైనింగ్ ను, స్టోర్ రూమ్ లను ,స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ముందుగా ప్రభుత్వ బిసి బాలికల వసతిగృహాన్ని సందర్శించి స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. వంటగదిని విద్యార్థులకు భోజనం వండే బియ్యాన్ని తనిఖీ చేశారు. వంటగదిలోకి ఈగలు, పురుగులంటివి రాకుండా మెస్ ఏర్పాటు చేయాలని అన్నారు .కుకింగ్ ఏరియా, వాషింగ్ ఏరియా ను చూశారు. విద్యార్తినిలతో మాట్లాడుతూ భోజనం ఎలా ఉందని? బాగా వండుతున్నారా ?అని అడిగారు. సోమవారం వారికి ఇచ్చిన అల్పాహారం, మధ్యాహ్నం భోజనాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలకు కెరీర్ గైడెన్స్ కౌన్సిలింగ్ ఇవ్వాలని , మరుగుదొడ్లు అన్ని శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మెస్ కమిటీల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని బాగా కష్టపడి చదవాలన్నారు. అనంతరం ఆమె బీసీ బాలుర కళాశాల వసతి గృహాన్ని తనిఖీ చేశారు.ఆక్కడ వంటగదిని తనిఖీ చేయడమే కాకుండా విద్యారు లతో ముఖాముఖి మాట్లాడారు. డిగ్రీలో ఎలాంటి కోర్సులు



చేస్తున్నారని? మధ్యాహ్నం భోజనం ఏం తిన్నారని? ఉదయం అల్పాహారం ఏమిచ్చారని? అడిగి తెలుసుకున్నారు వంట పదార్థాలు, వంట సామాగ్రి వృధా చేయకూడదని, అవసరమైనంత మేర మాత్రమే వినియోగించాలని ఈ సందర్భంగా చెప్పారు .ఆదివారం అందరికీ సరిపోయిన విధంగా అల్పాహారం పెడుతున్నారా ? లేదా అని అడిగి తెలుసుకున్నారు. మెడికల్ చెకప్ గురించి అడిగారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని కోరారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఖాజా నజీమ్ అలీ, నల్గొండ తహసిల్దార్ శ్రీనివాసులు, బిసి సంక్షేమ హాస్టల్ ఆర్ సి ఓ, వసతి గృహాల అధికారులు ఉన్నారు .

## నల్లగొండ




# పోలీస్ గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త డిసెంబర్ 23** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 45 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## బిజెపి బూత్ కమిటీల నియామకాలు

**కట్టంగూర్, డిసెంబర్ 23, ప్రభాతవార్త** బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని ఐటిపాములలో బూత్ కమిటీ కన్వీనర్ల నియోజకవర్గం జరిగింది. ఈ సమావేశంలో రామచంద్ర పురం 201 బూత్ అధ్యక్షుడు అంతుల రాములు, అయిటిపాముల 202 బూత్ అధ్యక్షుడు కంబాలపెలి సైదులు, 203 బూత్ అధ్యక్షులు జూలూరి నాగరాజ్, 204 బూత్ ప్రెసిడెంట్ బొమ్మగాని నాగరాజ్, 206 బూత్ అధ్యక్షులు పబ్బు వినయ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో బిజెపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నీలం నాగరాజ్, శక్తి కేంద్రం ఇంచార్జిలు పాలోజు జలేంద్రా చారి, మండల ఉపాధ్యక్షులు నర్సింగ్ సుధాకర్, మండల కిస్సాన్ మోర్చా అధ్యక్షులు దేశబోయిన వెంకన్న, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర హోం మంత్రి అమిత్ షాను పదవి నుంచి తొలగించాలి

**డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్**

**అంబేద్కర్ పై అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఫైర్**

**అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి,కలెక్టరేట్ వరకు ర్యాలీ**

**నల్గొండ ప్రభాతవార్త డిసెంబర్ 23** పార్లమెంట్ లో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. అంబేద్కర్ పై హోం మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నల్గొండ పట్టణంలోని డీఈఓ ఆఫీస్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డితో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు అమిత్ షాకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం అక్కడి నుంచి కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి జేసీ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని విమర్శించారు. పార్లమెంట్ సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై హోం మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రధాని మోడీ స్పందించకపోవడం బాధాకరమన్నారు. తమ నేత రాహుల్ గాంధీ కూడా అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై పార్లమెంట్లో నిరసన వ్యక్తం చేయడం జరిగిందని అన్నారు.



అమిత్ షా వ్యాఖ్యలను ప్రతి ఒక్కరు తీవ్రంగా ఖండించాలని పేర్కొన్నారు. దేశ ప్రజల మనోభావాలను కించపరిచే విధంగా వ్యవహరించిన అమిత్ షాను ఇప్పటికైనా మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంతో దేశంలో పాలన నడుస్తుందని, తెలంగాణ రాష్ట్రం కూడా అంబేద్కర్ రాజ్యాంగంతోనే ఏర్పడిందని పేర్కొన్నారు. అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, అణగారిన వర్గాలతో పాటు అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటు పడ్డారని అన్నారు. ఆయన ఏ ఒక్క జాతికో... కులానికో నాయకుడు కాదని... అందరివాడని అన్నారు. అలాంటి వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైన విధానం కాదన్నారు. ఇప్పటికైనా అమిత్ షా తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని జాతికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్గొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తుల కోటి, ఎండి ముంతాజ్, దుబ్బ అశోక్ సుందర్, జూలకంటి శ్రీనివాస్, కిన్నెర అంజి, సురిగి వెంకన్న, జూలకంటి సైదిరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బోడస్వామి, కాంగ్రెస్ పార్టీ, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు వజ్జ రమేష్ యాదవ్, గాలి నాగరాజు, పిల్లి రమేష్ యాదవ్, మామిడి కార్తీక్, కంచర్ల ఆనంద్ రెడ్డి, పెరిక అంజయ్య, పెరిక మహేష్, వడ్డేపల్లి కాశీరాం, చింత గోపాల్, పాదం అనిల్, దాసరి శంకర్, దండంపల్లి పరశురాం, ప్రసాద్, విజయ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హోం మంత్రి అమిత్ షా ని వెంటనే సస్పెండ్ చేయాలి

బీబీనగర్ డిసెంబర్ 23, ప్రభాతవార్త:

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బీబీనగర్ మండల కేంద్రంలో బ్రాహ్మణపల్లి రోడ్డు చౌరస్తాలో కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాసు మాట్లాడుతూ భారత పార్లమెంట్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానిస్తూ మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను సస్పెండ్ చేయాలని అన్నారు. మనువాదాన్ని దేశ ప్రజలపై రుద్దాలని చూస్తున్న కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగ నిర్మాతను పార్లమెంట్ సాక్షిగా అవమానపరిచిందని ప్రధాని నరేంద్ర మోడీ అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుండి సస్పె ండ్ చేసి దేశ ప్రజలకు క్షమా పణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశాన్ని కుల మత ప్రాంతా లుగా విభజించి పరిపాలించాలని చూస్తున్న నరేంద్ర మోడీకి దేశ ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. ఐక్యంగా కలిపి ఉంచుతు స్వభారత రాజ్యాంగం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేసిన అమిత్ షా ని వెంటనే మంత్రి పదవి నుండి సస్పెండ్ చేయాలి అన్నారు. భవిష్యత్తులో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి తగిన విధంగా దేశ ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. గత పదిన్నర సంవత్సరాల తమ పాలనలో దేశ ప్రజలకు ఏం చేశామో చెప్పుకోలేని స్థితిలో బిజెపి పాలకులు ఉన్నారని, దేశ ప్రజలను మభ్యపెట్టి తమ మౌలిక సమస్యలపై దృష్టి పెట్టకుండా వాళ్ళ దృష్టిని మరల్చి ఆదాని అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు దేశాన్ని అమ్మేస్తున్నారని అన్నారు. ప్రధానమంత్రి ఇప్పటికైనా స్పందించి అమిత్ షాపై చర్యలు తీసుకోకుంటే భవిష్యత్తులో బీజేపీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్ యూనియను రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందాడి దేవేందర్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు మంద కిరణ్ కుమార్, నాయకులు బందారు శ్రీరాములు నోముల ఎల్లారెడ్డి, ఆడపెళ్లిజంగయ్య ,సాయి, పొట్ట ఈశ్వరమ్మ, నర్సమ్మ, లక్ష్మి నరసమ్మ, శోభ దేవమ్మ, సుగుణమ్మ,తదితరులు పాల్గొన్నారు






## ఈజిఎస్ పనులపై గ్రామ సభలు:

ఆత్మకూరు(ఎం) డిసెంబర్ 23 ప్రభాతవార్త:



మండలంలోని తుక్కాపురం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2023 2024 సంవత్సరం లో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ గ్రామసభను సోమవారం నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి లోకేశ్వర్ రెడ్డి, ఏపీఓ బి.రమేష్ ,టిఏ సెక్రెటరీస్, ఎఫ్ఏ లు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తహసిల్దారుకి వినతి

రామన్నపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త



జర్నలిస్టులకు ఇండ్లు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ రామన్నపేట మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం తాసిల్దార్ లాల్ బహదూర్ కు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బూరుగు వెంకటేశం, ప్రధాన కార్యదర్శి శివరాత్రి రమేష్ లు మాట్లాడుతూ గత 20 నుండి 30 సంవత్సరాలుగా మండలంలో వివిధ దినపత్రికలలో విలేకరులుగా పనిచేస్తూ ఇండ్లు ఇండ్ల స్థలాలు లేకపోవడంతో అద్దె ఇండ్లల్లో శిథిలమైన ఇరుకు ఇండ్లలో నివాసం ఉండాల్సిన దీనస్థితి ఏర్పడిందని తెలిపారు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికి సర్వే నిర్వహిస్తున్నందున పథకంలో భాగంగా విలేకరులకు కూడా ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు పట్టణ శివారులోని శివనేని గూడెం రోడ్డులో ఉన్న సర్వేనెంబర్ 247 లోని ప్రభుత్వ భూమిలో స్థలాలను మంజూరు చేసి ఇండ్ల నిర్మాణానికి ఇందిరమ్మ పథకాన్ని వర్తింపజేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు అప్పం చెన్నకేశ్వర్, జినుకల శ్రీనివాస్, శ్యామల నాగరాజు ముత్యాల రమేష్ దేవిరెడ్డి సత్తిరెడ్డి, నడికుడి కృష్ణ నడిగోటి నాగేష్ నోముల శంకర్ తదితరులు పాల్గొన్నారు

## క్రికెట్ టోర్నమెంట్ కు ఆర్థిక విరాళం

ఆత్మకూరు(ఎం) డిసెంబర్ 23 ప్రభాతవార్త:

విద్యార్థులు, యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని తాజా మాజీ ఉపసర్పంచ్ మారుపాక అంజయ్య అన్నారు. సోమవారం మండలంలో ని తుక్కాపురం గ్రామానికి చెందిన గ్రామ యువత ప్రతిభతో పాటు క్రీడల్లో కూడా రాణించాలనే ఉద్దేశంతో తన వంతు సహాయంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం కొరకు రూ.50 వేలు ఆర్థిక విరాళం అందజేశారు. గ్రామ యువతకు సహాయం చేసినందుకుగాను యువకులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు

## అరూరు పల్లె దవఖానలో డాక్టర్ ను నియమించాలి

వలిగొండ డిసెంబర్ 23 ప్రభాతవార్త:



మండలంలోని వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అరూర్ పల్లెదవఖానాలో డాక్టర్ లేక గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించి నిరుపేదలు ఇబ్బందులు పడుతున్నారని, సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ డే లో వినతిపత్రం అందించగా జిల్లా వైద్యాధికారి వెంటనే స్పందించి డాక్టర్ నియమిస్తామని హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బందారు. నరసింహారెడ్డి చిలకమర్రి.కనక చారి లు తెలిపారు.

## అమిత్ షా ను మంత్రి పదవి నుండి భర్త రఫ్ చేయాలి

వలిగొండ డిసెంబర్ 23 ప్రభాతవార్త



:రాజ్యసభలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానపరిచిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుండి భరత్ చేయాలని, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి.స్వామి,సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పైళ్ల. గణపతి రెడ్డిలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద అంబేద్కర్ చిత్రపటాలను ప్రదర్శిస్తూ, అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పై ప్రమాణం చేసి రాజ్యాంగ ప్రకారం జరిగిన ఎన్నికల్లో గెలిచి అమిత్ షా అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేయడం అహంకారానికి నిదర్శనమని,ఇది మతోన్మాద ధోరణికి,అనువాద ధోరణికి నిదర్శనమని,ఇలాంటి వ్యక్తి మంత్రి పదవికి అనర్హుడని వెంటనే భర్త చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి, బిజెపి వెనుకాల ఉన్న ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని అనేకసార్లు అవమానపరిచారని ఇలాగే పునరావృత్తమైతే కేంద్ర ప్రభుత్వం గద్దదిగా తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు మొగిలిపాక. గోపాల్, మెరుగు.వెంకటేశం, వాకిటి.వెంకటరెడ్డి, దొడ్డి. బిక్షపతి,కొండె.కృష్ణయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల.నాగరాజు,డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు స్వామి,వేముల లక్ష్మయ్య, నరేందర్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆరవ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

నబీబీనగర్ డిసెంబర్ 23, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టి ఎస్ యు టి ఎఫ్) రాష్ట్ర ఆరవ విద్యా, వైజ్ఞానిక మహాసభల గోడపత్రికను మండల కేంద్రంలోని టీఎస్ యుటిఎఫ్ నాయకత్వం సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలను రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సరం రాష్ట్ర ఆరవ విద్య, వైజ్ఞానిక మహాసభలు నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈనెల 28,29 మరియు 30 తేదీల్లో మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని , ఈ మహాసభల్లో ప్రభుత్వ విద్యారంగంపై మేధావుల ఆధ్వర్యంలో లోతైన చర్చ జరుగుతుందని , రాబోయే కాలానికి ప్రభుత్వ విద్యా రంగం మరియు ఉపాధ్యాయుల అభ్యున్నతి కొరకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి,రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె జంగయ్య, చావ రవి లు హాజరవుతారని తెలిపారు. జిల్లాలోని ఉపాధ్యాయులందరూ పెద్ద సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్. సుదర్శారెడ్డి ,బి. దుర్గప్రసాద్, బి నర్సిరెడ్డి,ఆర్. రాజు, వి. రమేష్, సి.హెచ్. ప్రకాష్, యశోదర. మమత, మనీష, శ్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## ఉదయం 11 గంటలకు తెచ్చుకొని అరుర్ గ్రామపంచాయతీ కార్యాలయం

వలిగొండ డిసెంబర్ 23 ప్రభాతవార్త

దేశాభివృద్ధికి పల్లె పట్టుకొమ్మలు కాగా పల్లెల్లో అధికారుల పర్యవేక్షణ లేక క్రింది స్థాయి అధికారుల నిర్లక్ష్యం మండలంలోని అరుర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో నిత్యం కనిపిస్తోంది. ఉదయం11 గంటల వరకు కూడా తె చ్చుకోకపోవడంతో పని మీద వచ్చిన గ్రామ ప్రజలు తాళం వేసి ఉన్న కార్యాలయాన్ని చూసి వెనుతిరిగి పోతున్నారు. పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యానికి గ్రామ ప్రజల ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఎంతకు మారని తీరుతో స్థానికుడు మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి సోమవారం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది.

## పకడ్బందీ చర్యలు చేపట్టాలి

భువనగిరి, డిసెంబర్ 23 ప్రభాతవార్త

జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించడం, విలువైన ప్రాణాలను కాపాడటానికి పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు . సోమవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి అధికారులతో సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమైనవని అన్నారు. ఈ చర్యలను తీసుకోవడంలో అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరమని, ప్రతి శాఖ సమిష్టిగా పని చేయాలని సూచించారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్లు) గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలన్నారు. మానవ తప్పిదాలు, వాహనాలు, అత్యధిక వేగం వలన రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయన్నారు. రోడ్లపై రంబుల్ స్ట్రిప్స్, స్టడ్స్, సూచిక బోర్డులు, బ్లింకర్స్ వంటి రహదారి సూచనలు ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారి ఇరువైపులా నిబంధనలకు అనుగుణంగా ప్రదేశాలు ఉండేలా చూడాలన్నారు. రహదారి పక్కన చెత్తను పడేయకుండా చూడాలని, అవి ప్రమాదాలకు దారితీసే అవకాశాలు ఉంటాయని చెప్పారు. ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయంతో జిల్లాల్లో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండ పటిష్టంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అధిక వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వేగ పరిమితిని ఖచ్చితంగా అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ శోభారాణి , రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

రామన్నపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని వివేకానంద మోడల్ స్కూల్ లో సోమవారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపన్యాసాలతో వారి వారి సృజనాత్మకత ఉట్టిపడేలా గణిత ప్రదర్శన లతో చూపరులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు తిరుగుడు మల్లికార్జున్ మాట్లాడుతూ పిల్లలు ఇలాంటి ప్రదర్శనలు చేపట్టడం ద్వారా వారిలో ఉన్న సృజనాత్మకతను నైపుణ్యాన్ని వెలికి తీయడమే కాకుండా గణితం పట్ల వారిలో ఉన్న భయాన్ని తొలగించి వారి నిత్య జీవితంలో ముందుకు వెళ్లే దిశగా వారిని నడిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు ఉపాధ్యాయులు అస్మా మల్లేష్ సునీత విద్యాసాగర్ పావని నాగరాజు ముత్యాలు వెంకట్ కాంప్లి మహేష్ విజయ సుధారాణి అనిత శాంతి మమత తదితరుల బృందం పాల్గొన్నారు

# క్రిస్టమస్ పండుగను మతసామరస్యంతో జరుపుకోవాలి

### -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్

*మిర్యాలగూడ, డిసెంబర్ 23 ప్రభాతవార్త*

క్రైస్తవుల పవిత్ర పండుగ అయినా క్రిస్టమస్ వేడుకలను మతసామరస్యంతో సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని మిర్యాలగూడ ఎమెమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధ్వర్యంలో సోమవారం క్రిస్టమస్ వేడుకలను సబ్ కలెక్టర్నారాయణ్అమిత్తో కలిసి క్రైస్తవ సోదరులు పాల్గొన్న కార్యక్రమంలో కేక్కట్ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాప విమోచన కొరకు తమ రక్తం చిందించి సిలువ వేయబడిన ఏసుక్రీస్తు మార్గం అందరికిఅదర్శనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపడుతున్న ఈ కార్యక్రమానికి పలువురు ఫాస్టర్లు, దైవజనులు, క్రైస్తవ సోదరులుతదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, డిఎస్పి రాజశేఖర్రాజు, తహశీల్దార్ హరిబాబు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి, మాలమహానాడు రాష్ట్ర నాయకులు ముండ్లగిరి కాంతయ్య, చిలుక విద్యాసాగర్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.



## పెండింగ్ బిల్లులు ఇప్పించాలని వినతి

*మిర్యాలగూడ. డిసెంబర్ 23 ప్రభాతవార్త*

మధ్యాహ్న భోజన పథకం పెండింగ్ బిల్లులు ఇప్పించాలని సోమవారం సీపీఐ నాయకులు బంటు వెంకటేశ్వర్లు ఎండి సాయిద్ ల ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 4 నెలల నుండి బిల్లులు రాక అప్పులు చేసి మేము వంట ఏజెన్సీ నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. చదువుల ఖర్చులు, వైద్య ఖర్చులు పెరిగి మాపై అధికభారం పడుచున్నదని, పెరుగుతున్న నిత్యావసర వస్తువులు కూరగాయలు, గుడ్లు ధరలు పెరిగినందున వాటికి అనుగుణంగా మెనూ ధర పెంచాలని, భోజన కార్మికులకు రూ.10 వెల వేతనం ఇవ్వలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వెంకటమ్మ, జాన్ బీ, నాగలక్షి లక్షి, ధనమ్మ, విజయలక్ష్మి, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వరుని సన్నిధిన ఘనంగా తోమాల సేవ ఉత్సవం

*మేళ్లచెరువు డిసెంబర్ 23 ప్రభాతవార్త*

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా తోమాల సేవ ఉత్సవం, 8వ పాశుర పఠనము, పారాయణములు, సహస్రనామ అర్చనలు, పాలాభిషేకములు, అమ్మవార్లకు అష్టోత్తర శతనామ కుంకుమార్చనలు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, పల్లకీ సేవలు, భజన కోలాటముల ప్రదర్శన, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. స్థానిక రామ మందిరంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, రేవూరులో వేంచేసియున్న శ్రీరుక్మిణి, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆ లయంలో, కందిబండలో వేంచేసియున్న శ్రీభూనీళ శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో, ప్రియా నగర్లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వా మి ఆలయంలో ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కార్యనిర్వహణ అధికారులు గుజ్జుల కొండారెడ్డి, నాగెండ్ల శంభి రెడ్డి, ఆలయాల అర్చకులు నరగిరినాథుని రంగభట్టరాచారు ్యలు, తరుణ్దత్, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్శర్మ, నల్లాన్ చ క్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, వేదాంతం వరప్రసాదాచార్యులు, తిరునగరు వెంకట కేశవాచార్యులు, శ్రీనివాసాచార్యులు, లక్ష్మినర్సింహాచారు ్యలు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, బొర్రా రాజగో పాలంతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు



## ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో సొంత ఇండ్లు లేని వారికి న్యాయం జరగాలి

### - ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ

*మేళ్లచెరువు డిసెంబర్ 23 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన మేళ్లచెర ువులో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదారుల సర్వే కార్యక్రమాలను ఎంపిడివో ఖాజా అజ ్గర్ అలీ పరిశీలించారు. సర్వేలో కుటుంబ సమగ్ర సమా చారంను, నివాసం ఉన్న ఇంటిని, ఇందిరమ ్మ కట్టుకునేందుకు ఉన్న ఖాళీ స్థలమును ఫోటోలు తీయాలని, శ్రద్ధగా యాప్లో అప్లోడ్ చేయా లని, ముఖ్యంగా సొంత ఇల్లు లేని వారికి ఈ సర్వేలో న్యాయం జరగాలని కోరారు. దరఖాస్తుదారుని కుటుంబ సభ్యులతో అనేక వివరములను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్యదర్శి, ఇంఛార్జ్ ఎంపివో మహ్మద్ అబ్దుల్ ఫరీద్తోపాటు గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు హుజూర్నగర్ కోర్టు ప్రాంగణంలో ఈ సేవ కేంద్రం ప్రారంభం

*హుజూర్నగర్టౌన్ డిసెంబర్ 23 ప్రభాతవార్త*

హుజూర్నగర్లో ఉన్న న్యాయస్థానాల సముదాయంలో మంగళవారం తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే ఈ సేవ కేంద్రంను వరు ్చవల్గా ప్రారంభిస్తారని బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని 29 న్యాయస్థానాల్లో ఈ సే వ కేంద్రాలను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే వర్చువల్గా ప్రారంభిస్తున్నారని అందులో హుజూర్నగర్ ఈ సేవ కేంద్రం కూడా ఉందన్నారు.ఈ సేవ కేంద్రం వల్ల న్యాయస్థానాలకు వచ్చే కక్షిదారులకు ఆన్లైన్ సేవలు అందుబాటులో ఉండి న్యాయ సహాయం, ఇతర సేవలు చేరువవుతాయని తెలిపారు.

## కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యల పట్ల నిరసన

### - అంబేద్కర్ సంక్షేమ సంఘం, ఎంఆర్పిఎస్ల నిరసన ర్యాలీ

*హుజూర్నగర్టౌన్ డిసెంబర్ 23 ప్రభాతవార్త*

కేంద్ర హోం మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ హుజూర్నగర్ పట్టణంలో అంబేద్కర్ సంక్షేమ సంఘం, ఎ ంఆర్పిఎస్ సంఘాల నేతృత్వంలో సోమవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంక్షేమసంఘం అధ్యక్షుడు మీసాల శరత్బాబు మాట్లా డుతూ స్వతంత్ర పోరాటంలో భాగంగా భారత రాజ్యాంగానికి రచన చేసి ఉత్తమమైన రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించాడని కొనియాడారు. అలాంటి అత్యు న్నతమైన వ ్యక్తి అంబేద్కర్ను అదే రాజ్యాంగం ప్రకారం ఎన్నికై హోం మంత్రిగా పదవి చేపట్టిన అమిత్ షా ఇష్టం వచ్చినట్లు నోరు పారేసుకోవడం సరైన పద్ధతి కా దని అన్నారు. అంబేద్కర్ను దేశంలోని అని ్న వర్గాలు దేవుడిగా పూజించుకుంటూ అనేకచోట్ల అంబేద్కర్ పేరుమీద జయంతి, వర్ధంతి కార్యక్రమాలు చేయడమే కా కుండా ఎన్నో ప్రభుత్వ పథకాలకు ఆయన పేరు పెట్టి గౌరవిస్తుంటే మతోన్మాద బిజెపి నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం అంబేద్కర్ అభిమానులందరినీ గాయప రిచిందని వెంటనే ఆయన క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో నాయకులు చింతిర్యాల నాగయ్య, మాదాసు గోపి, మందా నాగరాజు, రె డపంగు రాము, కందుకూరి రాము, కౌన్సిలర్ శ్రావణ్కుమార్, మాజీ జడ్పీటిసి గల్లా వెంకటేశ్వర్లు, మీసాల కిరణ్, మేళ్లచెరువు ముక ్కంటి, కస్తాల రవి,మం ద వెంకటేశ్వర్లు, బయ్యారపు రవీందర్, మేళ్లచెరువు చిన లక్ష్మయ ్య, రెడపంగు రాజేష్, మేరిగ సాయి, మేళ్లచెరువు సురేష్, నూకపంగు ప్రసాద్, చింత్రిరాల వెంకటే శ్వర్లు, మీసాల వెంకన్న పాల్గొన్నారు.



## మిర్యాలగూడ వార్త

## రాష్ట్రస్థాయి జ ట్టుకు ఎంపిక

*త్రిపురారం. ప్రభాతవార్త:*



రాష్ట్ర స్థాయి వాలీబాల్ జట్టులో పెద్దదేవు లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి బి.రాఘవకు స్థానం లభించినట్లు మండల విద్యాధికారిరమావత్ రవి నాయక్ తె లిపారు. సోమవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ గ్రామీణ క్రీడోత్సవల్లో భాగంగా నిర్వహించిన సీఎం కప్ 2024లో ఈనెల 22న నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడా పోటీల్లో ఉమ్మడి నల్గొండ జిల్లా తరఫున క్రీడల్లో పాల్గొన్న ఆయన అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి కి ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 27న ఖమ్మంలో జరిగే రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ లో పాల్గొన నున్నట్లు తెలిపారు. ఆయనను ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి, ఫిజికల్ డైరెక్టర్ వి. అంజయ్య, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.

## గ్రామస్థాయి లో పార్టీ భాలోపేతనికి (బిజెపి) బూత్ కమిటీల నియామకం

*మాడుగులపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త*



ధర్మపురం గ్రామ 244 బూత్ అధ్యక్షునిగా కొండేటి వెంకన్న, 245 బూత్ అధ్యక్షునిగా మొగ ుళ్ళ శివ లను,నియమించి నట్లు (బి జె పి)భారతీయ జనత పార్టీ మాడ్గులపల్లి మండల అధ్యక్షులు బొమ్మకంటి నర్సింహా తెలిపారు.ఈ కార్యక్రమంలో వారివెంట జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మొగుళ్ళ జానకి రాములు మండల ప్రధాన కార్యదర్శి ఇటికాల జాన్ రెడ్డి, శ్రీను,వెంకన్న,పార్వతమ్మ రమ్య, శివ, రాకేష్, రమేష్ సైదులు, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పశువులలో వచ్చే నాచు రోగం పారుడు రోగం నివారనకై (పిపిఆర్) టీకాలు

*:మాడుగులపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త*

మాడుగులపల్లి మండలంలోని పాములపాడు ప్రాంతీ యసహాయ పశు వైద్యుడు డాక్టర్ విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలోపాములపాడు పరిసర గ్రామాలైన కల్వాల పాలెం గ్రామంలో, సోమవారం నాడు పశు వైద్య సహా యకుడు నవీన్ చింత కాయల యాదగిరి, కడారి వెంకన్న, ఉప్పునూతల నాగరాజు లకు చెందిన గొర్రె లు, మేకలకు టీకాలు వేసినట్లు , ఫిబ్రవరి నేల వరకు జాతీయ పశు గణన జరుతున్నందున రైతులు తమ పశువుల వివరాలను నమోదుకై అందుబాటులో ఉండి, పశు వైద్యాధికారులకు సహకరించాలని తెలిపారు. కార్యక్రమం లో రైతులు ఉప్పునూతల నాగరాజు, గడ్డమీది మారయ్య, చింత కాయల యాదగిరి, వెంకన్న, చిట్లెంకి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆర్థిక సాయం

*మిర్యాలగూడ. డిసెంబర్ 23 ప్రభాతవార్త*

పట్టణ పరిధిలోని గాంధీనగర్ లో విద్యుత్ షాక్ తో ఇల్లు దగ్ధం అయిన దాసరి స్వప్న దంపతులకు సోమవారం బిజెపి పట్టణ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి రూ. 20వేల నగదు సాయం అందజేశారు. కార్య క్రమంలో బీజేవైఎం పట్టణ అధ్యక్షులు భాషిపాక శివశంకర్, కార్యదర్శి శివ, రాజు రెడ్డి, కంచు కొమ్మల వేణు, సైదులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీస్వయంభు శివలింగమునకు వైభవంగా రుద్రాభిషేకములు

*మేళ్లచెరువు డిసెంబర్ 23 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్ట కామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా ఏకాదశ మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు, బి ళ్వ అర్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత ్యంత వైభవ ంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డితోపాటు ధర్మక ర్తలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన

*తిరుమలగిరి డిసెంబర్ 23 ప్రభాతవార్త.*

తిరుమలగిరి శిళీ పరిధిలో ని తిరుమలగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు తిరుమలగిరి శీ। సురేష్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల మరియు కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాభృందంతో అవగాహన కార్యక్రమం అవగాహన నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్సై సురేష్ మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై , సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు,గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే రోడ్డు నియమ నిబంధనలు తెలుసుకోవాలని అతివేగం ప్రయాణించవద్దు అని ఆయన సూచించారు వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని. తెలిపినారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు



వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను దీశి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు ఆయన సూచించారు గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపల్ దామెర శ్రీనివాస్ మరి పోలీస్ సిబ్బంది, కళాబృందం సిబ్బంది గోపయ్య, గురులింగం, క్రిష్ణ,చారి,ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యాంస్థులుపాల్గొన్నారు.

## ప్రపంచ రక్షకుడు ఏసుప్రభు

*తుంగతుర్తి.డిసెంబర్. 23. ప్రభాతవార్త*

ప్రపంచ రక్షకుడు ఏసుప్రభు అని స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు సోమవారం నియోజకవర్గ కేంద్రంలోని లక్ష్మీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో జరిగిన ప్రేమ విందు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రపంచం వ్యాప్తంగా జరుపుకునే పండుగ క్రిస్టమస్ పండుగ అని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలను సమాన దృష్టితో చూస్తుందని అన్నారు క్రైస్తవ సోదరులు క్రిస్మస్ పర్వదినాన్ని సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కోరారు కుల మతాలకు అతీతంగా సోదర భావంతో క్రిస్టమస్ వేడుకలను జరుపుకోవాలని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవ సోదరుల కోసం ప్రత్యేక నిధులు కేటాయించినట్లు తెలిపారు అనంతరం పాస్టర్లతో కలిసి క్రిస్మస్ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి అప్పారావు తాసిల్దార్ దయానంద్ ఎంపీడీవో శేష్ కుమార్. డిసిసిబి డైరెక్టర్




గుడిపాటి సైదులు తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి. వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న.తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ చాగంటి అనసూర్య రాములు. జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు ఆయా మండలాల తహసిల్దార్లు ఎంపీడీవోలు పిఎసిఎస్ చైర్మన్లు ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు. ఆయా మండలాల పాస్టర్లు పాల్గొన్నారు




## తిరుమలగిరి మార్కెట్లో రైతు దినోత్సవ వేడుకలు

*తిరుమలగిరి డిసెంబర్ 23 ప్రభాతవార్త.*




జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా తిరుమలగిరి మార్కెట్ యార్డ్ లోగలరైతులను కాం ్యాలయంలో మార్కెట్ కార్యదర్శి శ్రీధర్ మార్కెట్లో రైతులను జా తీయ రైతు దినోత్సవ సం దం ్భంగా రైతులను సాలవాలతో ఘన ంగా సన్మానించారు తిరుమలగిరి మార్కెట్ పత్తి సిసిఐ కొనుగోలు కేంద్రాల మూడు మిల్లుల వద్ద ఉన్న రైతులను ఘనంగా సన్మానిం చడమైనది ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ వ్యాపారస్తులు మరియు పత్తి మిల్లుల యాజమాన్యం వారు సిసిఐ సిబ్బంది మార్కెట్ తోపాటు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తుంది

*తుంగతుర్తి.డిసెంబర్ 23. ప్రభాతవార్త*




రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నాడని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు సోమవారం మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో కష్టపడి చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలో పౌష్టిక ఆహారాన్ని అందించడం కోసం విద్యార్థులకు మెస్ చార్జీలను పెంచిందని 40 శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచిందని అన్నారు నియోజకవర్గం లోని తిరుమలగిరిలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు విద్యతో పాటు విద్యార్థులు క్రీడలలో రాణించాలని రాష్ట్ర జాతీయస్థాయిలో రాణించి ఈ నియోజకవర్గానికి మంచి పేరు తెచ్చి పెట్టాలని కోరారు అనంతరం రాష్ట్రస్థాయి సీఎం కప్పుకు ఎంపికైన విద్యార్థు లను అభినందించారు ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులకు పదిహేను వేల రూపాయలు ప్రోత్సాహక బహుమతిగా అందించారు మైనారిటీ గురుకుల పాఠశాలకు సొంత భవనము ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ బోయిని లింగయ్య. ఎంపీడీవో శేషు కుమార్.మైనారిటీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఉమా రెడ్డి. ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు.తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ చాగంటి అనసూర్య మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిధర్ రెడ్డి. వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న.జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ.మండల పార్టీ అధ్యక్షుడు. దొంగరి గోవర్ధన్.తదితరులు పాల్గొన్నారు

## విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి

*తుంగతుర్తి.డిసెంబర్ 23. ప్రభాతవార్త*

విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని సూర్యాపేట లైన్స్ క్లబ్ రీజనల్ కో ఆర్డినేటర్ గుడిపూడి వెంకటేశ్వరరావు అన్నారు సోమవారం మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ బాలుర ఉన్నత పాఠశాలకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రిని విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని అన్నారు గ్రామీణ స్థాయినించే క్రీడల్లో రాణించి జాతీయస్థాయి వరకు ఎదగాలని అన్నారు విద్య తోటి ఏదైనా సాధించవచ్చు అని అన్నారు క్రీడలు శారీరక దారుధ్యానికి మానసిక ఉల్లాసానికి స్నేహభావానికి దోహదపడతాయని అన్నారు విద్యార్థులు క్రీడా సామాగ్రిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు లైన్స్ క్లబ్ స్థాపించి 50 సంవత్సరాలు అయిందని ఇప్పటికీ ఎంతోమందికి కంటి పరీక్షలు చేయించి కంటి ఆపరేషన్లు కూడా చేయించామని అన్నారు తుంగతుర్తి లో 10 లక్షల రూపాయలతో జిమ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు అలాగే క్రీడాకారులకు టీ షర్టు అందిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానో పాధ్యాయులు కోట సహదేవ్ లైన్స్ క్లబ్ బృందంకొండపల్లి లక్ష్మారెడ్డి మదన్మోహన్.లక్ష్మీకాంతరెడ్డి.అశోక్.పిచ్చయ్య. పిడి కొండగడుపుల యాకయ్య.ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## వహర్ నవోదయ విద్యాలయాన్ని తుంగతుర్తి లో ఏర్పాటు చేయాలి

*తుంగతుర్తి.డిసెంబర్ 23. ప్రభాతవార్త*



తుంగతుర్తి మండల కేంద్రంలో జవహర్ నవోదయ పాఠశాలను ఏర్పాటు చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ తేజస నందన్ లాల్ పవార్ కు వినతి పత్రం అందించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన జవహర్ నవోదయ పాఠశాలను తుంగతుర్తి మండలానికి మంజూరు చేయాలని అన్నారు తుంగతుర్తి ప్రాంత ప్రజ లు నిరుపేదలైన పేద విద్యార్థులు ఎంతోమంది ఉన్నారని వీరికి ఉచిత విద్యను అందించడానికి నవోదయ పాఠశాలను ఏర్పాటు చేయాలని కోరారు ఆయనతోపాటు నవీన్ పాల్గొన్నారు

## తిరుమలగిరిలో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

*తిరుమలగిరి డిసెంబర్ 23 ప్రభాతవార్త.*



జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుమలగిరి మండల కేంద్రంలోని సంకల్ప్ ఎరువుల, పురుగు మందుల దుకాణంలో సోమవారం రైతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కంపెనీ మేనేజర్ పోరెల్ల శేఖర్ మాట్లాడుతూ దేశానికి రైతుల వెన్నుముఖ అని, రైతుల యొక్క కృషిని కొనియాడారు. రైతులకు సంకల్ప లో సరసమైన ధరలో ఎరువులు, పురుగు మందులు లభిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా రైతులను శాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేసీడి రవీందర్ రెడ్డి, వెంకన్న, నరసయ్య, విష్ణు, కిరణ్, రమేష్, ఎస్ ఎఫ్ ఏ వేముల వెంకన్న పాల్గొన్నారు.

## ప్రభుత్వం కల్లు గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

*.నూతనకల్.. డిసెంబర్ 23 ప్రభాతవార్త..*

తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కల్లు గీత కార్మికుల సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు అన్నారు.సోమవారం మండలంలోని ఆయా గ్రామాల్లో కల్లుగీత కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.30,100 కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని,తాళ్లు ఎక్కే క్రమంలో ప్రమాదం జరిగి కాళ్లు,చేతులు విరగడం, నడుము పడిపోవడం,చనిపోవడం జరుగుతుందని, సంవత్సరానికి సుమారు 60 మంది చెట్టుపై నుండి జారిపడి చనిపోతున్నారని, ప్రమాదాలను నివారించడానికి కాటమయ్య రక్షణ సేఫ్టీ కిట్టులను కల్లుగీత వృత్తి చేసే వారందరికీ పంపిణీ చేయాలని అన్నారు. గీత కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ ఎలాంటి షరతులు లేకుండా 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి ఇవ్వాలని, గీతా కార్మికుడైన భర్త చనిపోయిన గీత కార్మికునికి వచ్చే పెన్షన్ ని అతని భార్యకు వర్తింపజేసి అతని కుటుంబానికి చేయూతనిచ్చే ఏర్పాటు ప్రభుత్వం చేయాలని అన్నారు.కల్లుగీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా సహాయ కార్యదర్శి జనార్ధన్, జిల్లా ఉపాధ్యక్షులు జ కృష్ణ, వెంకన్న, సొసైటీ అధ్యక్షులు మల్లయ్య, రామచంద్రయ్య, జనార్ధన్, రమేష్, సంపట సుదర్శన్, తొట్ల అచ్చాలు, వెంకన్న, చిన్న లింగయ్య, చిన్న సైదులు, ఉప్పలయ్య, వెంకటయ్య, వీరభద్రం పాల్గొన్నారు.



## రాష్ట్ర కబడ్డీ పోటీల్లో యాదాద్రి జిల్లా బాలికల జట్టు ఘనవిజయం

ఆలేరు డిసెంబర్ 23 ప్రభాతవార్త



ఈనెల 22 నుండి 25వ తారీకు వరకు హకీంపేట్ స్పోర్ట్స్ హాస్టల్లో జరుగుతున్న రాష్ట్ర కబడ్డీ బాలికల పోటీల్లో ఆసిఫాబాద్ జట్టుపై యాదాద్రి భువనగిరి జిల్లా జట్టు ఘన విజయం సాధించింది. ఇట్టి క్రీడాకారులను కోచ్ పూల చందర్ కుమార్, కబడ్డీ అసోసియేషన్ తెలంగాణ కార్యదర్శి మహేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పూల నాగయ్య అభినందించారు

## ప్రోటోకాల్ పాటించని వారిపై చర్యలు తీసుకోవాలి

ఆలేరు డిసెంబర్ 23 ప్రభాతవార్త



మోట కొండూరు మండల కేంద్రంలో జరిగిన యూత్ కాంగ్రెస్ సన్మాన సభలో ప్రోటోకాల్ పాటించని నాయకులపై చర్యలు తీసుకోవాలని ఆలేరు యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధానకార్యదర్శి కర్రే అజయ్ అన్నారు .సోమవారం ఆయన ఆలేరు మండల కేంద్రంలో మాట్లాడుతూ సన్మాన సభలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు సమాచారం ఇవ్వకుండా సన్మాన సభకు ఆహ్వానించకుండా అగౌరవ పరిచిన వారిపై కోవాలని డిమాండ్ చేశారు. అట్టి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధ్యక్షుడు అం డెం సంజీవరెడ్డి ,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు, ఆలేరు అసెంబ్లీ అధ్యక్షుడు మంగ కిరణ్ ల ను కోరుతున్నట్లు తెలిపారు

## టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆరవ విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలి

రాజాపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త



ఈనెల 28, 29, 30 న జరిగే టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర విద్య వైజ్ఞానిక ఆరవ మహాసభల పోస్టర్ ను రాజాపేట మండల అధ్యక్షులు రాపోలు మధుసూదన్ కోశాధికారి ఎం . ఏ . అఖీల్ బృందం సోమవారం ఆవిష్కరించారు. సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నల్లగొండలో జరిగే రాష్ట్ర మహాసభలకు హాజరుకావాలని జెడ్ పి హెచ్ ఎస్ నెమిల ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయ బృందానికి, జర పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు ఆహ్వానం అందజేసారు .

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

రాజాపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త.



రాజాపేట మండలం రేణికుంట గ్రామంలో భారతీయ జనతా పార్టీ గ్రామశాఖ సమావేశం సోమవారం జరిగింది. ..102 బూత్ అధ్యక్షులు లుగా బండి శ్రీశైలం, 103 అధ్యక్షులుగా కోరుకొప్పుల అంజయ్య లను .. ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు , ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైన దాచేపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కార్యకర్తలు క్రియాశీలకంగా వ్యవహరించాలని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగిరే విధంగా దిశ నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యాదగిరి గుట్ట వార్త

## కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థి

తుర్కపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం మోడల్ స్కూల్ కు చెందిన గుండెబోయిన భార్గవి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ పల్లె రమేష్ రెడ్డి తెలిపారు . ఈనెల 19వ తేదీన ఆలేరు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన బాలబాలికల జూనియర్ కబడ్డీ సెలెక్షన్లో యాదాద్రి భువనగిరి జిల్లా జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు .జిల్లా నుండి ఈనెల 23,24,25 తేదీల్లో మేడ్చల్ జిల్లా శామీర్పేట మండలంలో జరుగు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థిని ప్రిన్సిపల్ శోభారాణి, ఉపాధ్యాయ బృందం అభినందించారు

## హరే రామ నామస్మరణతో మార్మోగిన రాజపేట

రాజాపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త

రాజపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శ్రీశ్రీశ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా సోమవారం రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో అదరాశి పల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో హరే రామ నామ సంకీర్త న జరిగింది. ప్రసాద దాతలు రాజపేటకు చెందిన సన్నిల రామచందర్ గౌడ్ సందుల భాస్కర్ గౌడ్ వాణి దంపతులు కుటుంబ సభ్యులు సంజవి భాగ్యరామ్ గౌడ్ లు ప్రసాదం అందజేశారు. దాతలకు నిర్వాహకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలోసంధిల భాస్కర్ గౌడ్,నంగునూరు రాజు, నాళ్ల శేఖర్,పబ్బోజు రాధమ్మ ఊట్కూరు మాధవి రాములు గౌడ్,కోనూరు బిక్షపతి, మహిళలు, చిన్నారులు తదితరులున్నారు.

## జే.ఎం.జే పాఠశాలలో ఘనంగా పెరెంట్స్ డే

ఆలేరు డిసెంబర్ 23 ప్రభాతవార్త





ఆలేరు పట్టణ కేంద్రంలోని జే.ఎం.జే ఉన్నత పాఠశాలలో సోమవారం ఘనంగా పెరెంట్స్ డే నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలేరు మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మీ, కరస్పాండెంట్ సిస్టర్ అనీస్, కవి,విద్యావేత్త డాక్టర్.తిరునగరి శ్రీనివాస్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్.జయా భార్గవి ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసినారు. అనంతరం విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ, తృతీయ ర్యాంకులు పొందిన వారికి షీల్డ్ లు సర్టిఫికెట్లు లను అందజేశారు..శనివారం తల్లి దండ్రులకు నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు.పెరెంట్స్ డే సందర్భంగా ముఖ్యఅతిథిలు మాట్లాడుతూ విద్యార్థుల కోసం తల్లి దండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారు.కానీ ఉపాధ్యాయులు చెప్పినటువంటి విషయాలు ఇంటికి రాగానే మరల చదవించాలని,సెల్ ఫోన్ ల ద్వారా ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్థాలు ఉన్నాయని.తలవంచి నన్ను చూస్తే తలెత్తుకొని చూసేలా పుస్తకం చేస్తానంటూందని,తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ ఉండాలని సెల్ ఫోన్ లాంటివి ఇవ్వద్దని,ఇంటికి రాగానే పిల్లల డైరీని చెక్ చేసి హోంవర్క్ లు రీడింగ్ వర్క్లు లాంటివి చేయించాలని,తల్లిదండ్రులుగా తమ వంతు బాధ్యతని నిర్వహించాలని వారికి సూచించారు.ముఖ్యంగా విద్యార్థులు మొబైల్ కి దూరంగా ఉండాలని బాగా చదివి పాఠశాలకు ఆలేరు మండలానికి జిల్లా కు మంచి పేరు తీసుకుని రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొత్తజాల లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహాల ఆవిష్కరణ.

రాజాపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త



రాజాపేట మండలం కొత్తజాల గ్రామంలో ఆదివారం రాత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహాలను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాజీమంత్రి మోత్కుపల్లి నరసింహులు ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. దాతల సహకారంతో విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు చెప్పారు. జాల గ్రామ మాజీ ఉపసర్పంచి గంధమల్ల నర్సింలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుడిగే పెంటయ్య గౌడ్, గంధ మల్ల సురేష్, గంధ మల్ల నర్సింలు, నమిల మహేందర్ గౌడ్, గుంటి మధుసూదన్ రెడ్డి ఎర్రగోకుల జస్వంత్, సిర్వేరు బాలరాజు గౌడ్, నీరటి బాల నర్సయ్య, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, విఠల్ నాయక్, ఠాగూర్ ధర్మేందర్ సింగ్, మోత్కుపల్లి ప్రవీణ్ తదితరులున్నారు. కార్యక్రమం సందర్భంగా మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## టిజెఏ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 23 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ అనుబంధ ప్రెస్ క్లబ్లో సోమ వారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జర్న లిస్ట్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడమే కాకుండా జర్నలిస్ట్‌లందరికీ బహుమతులు ఇచ్చారు. టిజెఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ సెక్యులర్ దేశంలో కుల, మతాలకతీతంగా అందరు కలిసి క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. జిల్లా ప్రజలకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బయ్యారపు రవీందర్, కొత్తపల్లి మధుసూదన్, కుమార్, బీమవంగు వెంకటేశ్వర్లు, కొమ్ము మహేష్, షేక్ నవాబ్‌జానీ, మహ్మద్ యాసిన్ బాబా, నందిగామ నాగేందర్, నాగేం ద్రచారి, కొండమీది నర్సింహారావు, పెందుర్తి సతీష్, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

## కల్వలపాలెం గ్రామం లో ఘనంగా, గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు

:మాడుగులపల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త



మాడుగులపల్లి మండలం లోని, కల్వల పాలెం గ్రామంలో తెలుగు బాప్టిస్ట్ చర్చ్, గ్రామ సంగస్తులు, క్రీస్తూ పుట్టినరోజు ను, పుర స్కరించుకొని చిన్నారుల, నాటికల ప్రదర్శనలతో, క్రీస్తు జీవిత చరిత్రను వివరిస్తూ చిన్నా రుల నాటికలు అలరి ంచుకున్నట్లు కల్వలపాలెం గ్రామ సంఘస్తులు తెలిపారు. ప్రతి క్రిస్మస్ పర్వాదినాన్ని పురస్కరించుకొని, క్రిస్మస్ కు ముందు ఇలా గ్రాండ్ క్రిస్మస్ ను, సెలబ్రేట్ చేసుకోవడం. అందులో భాగంగా క్రీస్తూ చరిత్ర ను, చిన్నారుల ప్రదర్శన ల ద్వారా ప్రదర్శించడం, అందుకు సహకరించిన సంగస్తులు, యువత, మహిళల అందరికి ప్రత్యేక వందనములు తెలిపిన తెలుగు బాప్టిస్ట్ చర్చ్ సంఘ కాపరి పాస్టర్ నకిరేకంటి హరిబాబు. కార్యక్రమం కల్వలపాలెం, కుక్కడం, తాళ్లగడ్డ సంగస్తులు పాల్గొన్నారు.




# అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్

*హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 23, ప్రభాతవార్త :*

అసంఘటిత రంగ కార్మికుల కోసం కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ అన్నారు. సోమవారం హుజూర్ నగర్ పట్టణంలో లోకల్ రైస్ మిల్ హమాలి కార్మికుల సమావేశం సిపిఐ ఆఫీస్ లో నిర్వహించారు ఈ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ అసంఘ టిత రంగంలో పనిచేస్తున్న హమాలి కార్మికులకు పది లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పించాలని, 55 సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికునికి ఐదు వే ల రూపాయలు పింఛన్ ఇవ్వాలని కోరారు. కార్మికులు పనిచేస్తున్న సంస్థలో యాజమాన్యం.పీఎఫ్ ఈఎస్ఐ బోనస్ అలవెన్సులు కల్పించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం



అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు, ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులలో కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షులు లింగం ధనమూర్తి, నక్కవెంకటేశ్వర్లు ధారా వీరస్వామి, కుక్కడపు సురేష్, దాసరి వెంకటనారాయ ణ, శంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మతసామరస్యంతో ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

*నేరేడుచర్ల డిసెంబర్ 23 ప్రభాతవార్త*

అన్నిమతాలప్రజలుమతసామరస్యాన్ని పాటిస్తూ, ప్రశాంతవాతావరణంలో పండుగలు జరుపుకోవాలని నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ అన్నారు, నేరేడుచర్ల మండలం జానల్ దిన్న గ్రామ లో సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొని బి ఆర్ యస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ విరాళంగా ఇచ్చిన దుప్పట్లను వృద్ధ మహిళలకు పంపిణీచేసినసందర్భంగామాట్లాడుతూ ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలు జరుపుకునే క్రిస్మస్ మత పరమైన సాంస్కృతిక పండుగన్నారు. ఈ సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొనడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు, అనంతరం



సెమీ క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు జీలకర్ర రామస్వామి, రాం సైదులు,సామజిక బహుజన కార్యకర్త తకెళ్ళ నాగార్జున,గుండెబోయిన లింగ రాజు, పాస్టర్ వెంకన్న, పున్నమ్మ, ప్రమీల, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ కార్మికులకు12 వేల ఆర్థిక సహాయం అందించాలి

### బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు

*నేరేడుచర్ల డిసెంబర్ 23 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వంఎన్నికల సందర్భంగా వ్యవసాయ కార్మికులకు 12 వేల ఆర్థిక సహాయంతో పాటు మహిళలకు 2500 ప్రతినెలా ఉచితంగా ఇస్తామని చేసిన వాగ్దానాన్ని అమలు చేయాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు, ఆయన సోమవారం నేరడుచర్లలో మాట్లాడుతూ ప్రతి విద్యార్థినికి ఎలక్ట్రికల్ స్కూటీ ఉచితంగా అందిస్తామని ప్రకటించిన హామీ ఇంకా అమలు కావడం లేదని విమర్శించారు, ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజల అభిమానాన్ని పొందాలని సూచించారు, ఈ కార్యక్రమంలో



వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను,ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడుకొమర్రాజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు

## రైతు సంక్షేమంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదు

### మాజీ జడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి

*హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 23, ప్రభాతవార్త :*



దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రైతు సంక్షేమపై చిత్తశుద్ధి లేదని హుజూర్నగర్ మాజీ జెడ్పిటిసి సభ్యుడు కొప్పుల సైదిరెడ్డి అన్నారు. జాతీయ రైతు దినోత్సవం (రైతు దివాస్) సందర్భంగా హుజూర్ న గర్ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశాన్ని రక్షించే జవాన్లకు ఎంత ప్రాముఖ్యత ఉందో దేశానికి అన్నం పెట్టే రైతన్నకు కూడా అంతే ప్రాముఖ్యత ఉందని అందుకే జై జవాన్,జై కిసాన్ అనే నినాదం యావత్ భారతావని ఎప్పుడు గుర్తుపెట్టు కుంటుంద న్నారు. దేశానికి వెన్నుముక రైతులే అని కాబట్టి రైతు కుటుంబం నుంచి వచ్చిన భారత మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ రైతాంగానికి చేసిన సేవలకు గుర్తుగా వారి జన్మదినమైన డిసెంబర్ 23న యావత్ భారతదేశం రైతు దినోత్సవంగా జరుపుకుంటుందన్నారు ఆయన కృషి వల్లనే రైతులకు బ్యాంకులు రుణాలు ఇచ్చే విధానం కూడా ప్రవేశపెట్ట బడిందని పేర్కొన్నారు రైతుల గురించి వ్యవసాయ రంగం గురించి చౌదరి చరణ్ సింగ్ తర్వాత ఉద్యమ నేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆరే నని అన్నారు. అందుకే ఆయన సీఎంగా ఉన్న సమయంలో రైతుల కోసం 24 గంటల కరెంటు, రైతుబంధు, రైతు బీమా, భూమిశిస్తు రద్దు రైతుల ట్రాక్టర్ల పై టాక్స్ రద్దు తోపాటు రైతుల పండించిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయడం వంటి విప్లవాత్మకమైన సంక్షేమ పథకాలకు ఆయన నాంది పలికారన్నారు అందుకే మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు బాంధవులు గా దేశంలో ప్రత్యేకంగా పేరు పొంది న గొప్ప నాయకులు అన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రైతు దినోత్సవం

*నేరేడుచర్ల డిసెంబర్ 23 ప్రభాతవార్త*



లయన్స్ క్లబ్ఆధ్వర్యంలో నేరేడుచర్లలో సోమవారం జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ రైతులు దొండపాటినరేందర్ రెడ్డి. కొనతంవెంకట్ రెడ్డి.జంపాల శ్రీనివాస్. పి. నారాయణరెడ్డి. కాసాని శీను. తురక వెంకటేశ్వర్లు. వనపట్ల వెంకన్న, వెన్నపు ల్లారెడ్డి .లంజ పల్లివెంకటేశ్వర్లు. పోలేపల్లి నర్సిరెడ్డి లను పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రవ ంలోలయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి మల్టీ జోన్ పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి. కోశాధికారి షేక్ యూసుఫ్ మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాసరావు లయన్స్ క్లబ్ సభ్యులు పూర్ణచంద్రారెడ్డి .విశ్వనాథ్, చిలక రాజు శ్రీను, కనకయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి. డిసెంబర్ 23 ప్రభాతవార్త:*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు సోమవారంశాస్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

*చింతలపాలెం (ప్రభాత వార్త) డిసెంబర్ 23:*

నేడు మండల కేంద్రంలోనీ మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ భూపాల్ రెడ్డి సోమవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు, గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయితీ కార్యదర్శులు తమ శాఖలకు సంబంధించి ప్రగతి నివేదికను తీసుకొని ఉదయం 10 గంటల వరకు సమావేశానికి హాజరు కావాలని తెలిపారు...

## భక్తిశ్రద్ధలతో అష్టోత్తర పూజలు

*నేరేడుచర్ల డిసెంబర్ 23 ప్రభాతవార్త*

నేరేడుచర్లలోనిశ్రీకోదండరామాలయంలోధనుర్మాసమహోత్సవాలసందర్భంగా ఎనిమిదవ రోజు సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు, పూజారులుమొలుగుశ్రీనివాసచార్యులు వెంకట రమణ శర్మల ఆధ్వర్యంలో వేదమంత్రాలతో గోదా రామానుజ అష్టోత్తర,పుష్పాలంకరణపూజాకార్యక్రమాలను నిర్వహించి తిరుప్పావై పఠణం చేశారు, మొదట భక్తుల గోత్రనామాలతోపూజలుప్రారంభించారు, మహిళలు భక్తి పారవశ్యంతో మంగళ హారతులు ఆలపించారు, ఈ కార్యక్రవ ంలోప్రముఖవ్యాపారవేత్తలు భువనగిరి అంజయ్య, పులిజాల వెంకటరమణారావు, వెంకట్ రెడ్డి, మురారి శెట్టి రమేష్, చలుమల మల్లారెడ్డి, భువనగిరి కళావతి, పులిజాల రంగనాయకమ్మ, పార్వతి పద్మ తదితరులు పాల్గొన్నారు

## నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

*నేరేడుచర్ల డిసెంబర్23 ప్రభాతవార్త.*



నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి అన్నారు ఆయన సోమవారం కోన లక్ష్మమ్మ భిక్షమయ్య అనారోగ్యానికి గురి కాగా వైద్య ఖర్చులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు అందించడంలో ముందంజలో ఉందన్నారు ఉన్నారు , మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో అవసరమైన ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కట్టా రామారావు పారేపల్లి సత్యనారాయణ , పాండయ్య మామిడి వెంకటేశ్వర్లు కర్ణం రామ నరసయ్య బక్కయ్య గూడెం గ్రామ శాఖ కాంగ్రెస్ పా ర్టీఅధ్యక్షుడు సుంకరి నాగరాజు కోన శ్రవణ్ కోన వెంకన్న కర్ణ వినోద్ తది తరులు పాల్గొన్నారు

## 5 వ తేదీ లోపు చేయూత పింఛన్లు పంపిణీ చేయాలి

*నేరేడుచర్లడిసెంబర్23ప్రభాతవార్త*



ప్రతి నెల 1వ తేదీ నుంచి 5వ తేదీ లోపే చేయూత పింఛన్లు పంపిణీ చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు, ఆయన సోమవారం నేరేడు చర్ల లో సకాలంలో పెన్షన్ దారులకు పెన్షన్ అందించాలని వికలాంగుల హక్కుల పరిరక్షణ సంఘం నేతలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చినసందర్భంగామాట్లాడుతు అసెంబ్లీ ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే అదే నెల నుంచి వృద్ధులు వితంతువులకు 4000 వికలాంగులకు 6000 పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడాది పాలన పూర్తి కావస్తున్న పెన్షన్ పెంచకపోగా గత ప్రభుత్వం ఇచ్చిన పెన్షన్లను కూడా సమయానికి అందించకుండా పింఛన్దారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు, ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండల అధ్యక్షులు షేక్ జానీ మియా సూర్యాపేట జిల్లా మాజీ అధ్యక్షుడు నల్గొండ జిల్లా ఇంచార్జ్ కుర్ర గోపి, శివ తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం

*చౌటుప్పల్, డిసెంబర్, 23 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం అన్నదానం, సాయంత్రం అల్పాహార వితరణ కార్యక్రమాన్ని గోశిక వెంకటేశం-గాయత్రిల కుమారులు గోశిక శరత్-ప్రియాంక, వారి కుటుంబ సభ్యులు గోశిక యశ్వంత్, రాకేష్; వినిత్, శ్రీహన్‌లు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోశిక గాయత్రి వెంకటేశ్వంను ఆలయ ప్రతినిధులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా గురుస్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి, ఆలయ ఉపాధ్యక్షులు తుర్పాటి శంకర్, ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు, గురుస్వాములు దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, సుక్క సుదర్శన్, తిరందాసు జగన్నాధం, కుంటల శశికాంత్, పెద్దగోని రమేష్‌గౌడ్, గుత్తికొండ సుధీర్, బొడ్డు శ్రీను, కొలను స్వామిదాస్, పాండురంగాచారి, అప్పాదు శ్రీనివాస్, సామాట్, బొంగు బాబు, కాంశెట్టి మణి, గోశిక రాజేందర్, బోరెం రాజశేఖర్‌రెడ్డి, బొడ్డు రాజేందర్‌రెడ్డి, శ్రీను, నరసింహ, వేణుమాదవ్‌రెడ్డి, కొశికరెడ్డి, అనిల్‌కుమార్, తూర్పాటి వెంకటేశం, బోరెం దయాకర్‌రెడ్డి, పందుల రాజేష్‌గౌడ్, స్వామి, కొందూరు సత్తయ్య, సుక్క రాంచరణ్, తూర్పాటి గోపిచంద్ తదితరులున్నారు.




## దాతల సహకారం చిరస్మరణీయం

*చౌటుప్పల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం దాతల సహకారం చిరస్మరణీయమని చిన్న కొండూరు జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. యాదగిరిరెడ్డి అన్నారు. చిన్నకొండూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జాలె శైలజ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ.10 వేల విలువచేసే 30 మంది క్రీడాకారులకు క్రీడా దుస్తులను సోమవారం పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో క్రీడాకారులకు పంపిణీ చేశారు. అదే విధంగా పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి పోలోజు సంతోష్ తండ్రి శ్రీనివాస్ జ్ఞాపకార్థం రూ.5 వేల విలువచేసే వంట పాత్రలను పాఠశాలకు అందజేశారు. దాతల సహకారాలన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు డి.రాములు, కె.కుమారస్వామి, ఎ.జనకమ్మ, సత్తయ్య, జి.జగన్, శ్రీనివాసరాజు, నర్సింహా, నీలమ్మ, నవీన్ తదితరులున్నారు.

## బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప భక్తులకు అన్నదానం

*చౌటుప్పల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాల ధారణ స్వాములకు నిత్య అన్నదానంలో భాగంగా సోమవారం ప్రముఖ వ్యాపారవేత్త గట్టు రవి-లక్ష్మీ దంపతులు, గట్టు సాయి సింధు కుటుంబ సభ్యులు, సుర్వి కావ్య వెంకటేశంల దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. దీక్ష సన్నిదానంలో ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా గట్టు రవి మాట్లాడుతూ మాల ధరించిన భక్తులకు అన్నదానం చేయాలన్న లక్ష్యంతో తమ కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారని, ఏటా తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వాహకులు తోర్పునూరి నర్సింహా, సన్నిదాన గురుస్వాములు చెరుకు అశోక్‌గౌడ్, చెవగోని మహేష్‌గౌడ్, సవ్వోజు మల్లేశం, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, చెరుకు రాము, మారగోని గణేష్, పబ్బు శ్రీకాంత్, ఉష్కాగుల శ్రీశైలం, పోల్దాదాస్ రాజు, పాశం భరత్, దేశగోని రాజు, మేకల అనిల్, మీసాల శ్రీకాంత్, మార్గం శేఖర్, శివయ్య, మోహన్ కష్ణ, శివచారి, మాదగోని స్వామి, అప్పిడి శేఖర్‌రెడ్డి, అందోజు సన్నిద్‌చారి, చెరుకు చైతన్య, తిగుళ్ల ప్రవీణ్, బాలగోని శ్రీకాంత్ తదితరులున్నారు.

## దళిత వాడల్లో సమస్యలను తెలుసుకోవాలి

*చౌటుప్పల్, డిసెంబర్ 23 ప్రభాతవార్త*

మాదిగ, మాదిగ ఉప కులాల భూ సమస్యలను పరిష్కరించేందుకు క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులు సరైన నిర్ణయాలు తీసుకోలేకపోవడం వల్లనే మాదిగ, మాదిగ ఉప కులాలకు చెందిన రైతులు ఆర్థికంగా, ఆరోగ్యంగా దెబ్బతింటున్నారని, క్షేత్ర స్థాయిలో సరైన నిర్ణయాలు తీసుకుని పరిష్కరించేలా కృషి చేయాలని కోరుతూ సామాజిక కార్యకర్త సుక్క సుదర్శన్ ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో దళితుల సమస్యలను పరిష్కరించేలా నెలలో ఒక్క రోజైనా దళిత వాడల్లో పర్యటించి సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు.

## సిపిఎం ఆధ్వర్యంలో అమిత్‌షా దిష్టిబొమ్మ దగ్ధం

*చౌటుప్పల్, డిసెంబర్, 23 ప్రభాతవార్త*



బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్‌ను పార్లమెంట్ సాక్షిగా కించపరిచేలా వ్యాఖ్యానించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, ఎంపి.పాషా, గుంటోజు శ్రీనివాసచారి, గోశిక కరుణాకర్, రాగీరు కిష్టయ్యలు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం ఫలింగా పదవులను అనుభవించి కించపరిచేలా వ్యాఖ్యనించడం షాకు తగదని, భే షరతుగా క్షమాపణలు చెప్పాలని, కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బత్తుల దాసు, బోయ యాదయ్య, తూర్పునూరి మల్లేశం, ఆది మూలం నందీశ్వర్, బావాండ్లపల్లి స్వామి, బాతరాజు దశరథ, చీకూరి ఈదయ్య, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, తడక మోహన్, చింతకింది పాండు, చిరంజీవి, బత్తుల రమేష్, తిగుళ్ల శ్రీనివాస్, నరేష్ తదితరులున్నారు.

## గణిత విభాగంలో ప్రతిభ కనపర్చాలి

*చౌటుప్పల్, డిసెంబర్, 23 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో అంతర్జాతీయ గణిత దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా ఎంఇఓ గురువారావు పాల్గొని వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈయన మాట్లాడుతూ గణితంపై ప్రతి విద్యార్థినీ, విద్యార్థులు పట్టు సాధించుకోవాలన్నారు. శ్రీనివాస రామానుజన్ గణితంలో ప్రవేశపెట్టిన సూత్రాలు దేశ, విదేశాల్లో ఆచరణలో ఉన్నాయన్నారు. పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థుల చేత ఏర్పాటు చేసిన గణిత ప్రదర్శనశాల ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం అంతర్జాతీయ రైతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పలువురు రైతులను ఘనంగా సత్కరించారు. వేడుకల్లో ఎజిఎం సతీష్, రీజినల్ ఇంచార్జ్ వెంకట్‌రెడ్డి, కో-ఆర్డినేటర్ రఘువంశీ, ప్రిన్సిపల్ శ్వేత, డీన్ దుర్గాప్రసాద్, ఎఓ గోపి తదితరులున్నారు.

## అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హోం మంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలి

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 23 ప్రభాతవార్త*



భారత రాజ్యాంగ నిర్మాత, తొలి న్యాయశాఖ మంత్రి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి, బిజెపి నేత అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలని ఎంజెఎఫ్ రాష్ట్ర నాయకులు పడిశాల రఘు డిమాండ్ చేశారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం దేశంలో అత్యున్నత పదవి అలంకరించిన అమిత్ షా అంబేద్కర్‌పై కించపరిచే విధంగా మాట్లాడి దేశ ప్రజల, అంబేద్కర్ అభిమానుల మనోభావాలను దెబ్బతీశారని అన్నారు. మతోన్మాద వైఖరి కలిగిన అమిత్ షా నోటికి ఏది వస్తే అది మాట్లాడే పరిస్థితి సరైంది కాదని వెంటనే ఆయన తన మంత్రి పదవికి రాజీనామా చేసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని ఎడల లౌకిక శక్తులతో కలిసి దేశవ్యాప్త పోరాటాలు, నిరసనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తోటపల్లి నాగరాజు, అధికార ప్రతినిధి దేవ వంగు బాబు, నాయకులు కొమ్ము మహేష్ మాదిగ, నేలమర్రి శ్రీకాంత్ తదితరులున్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వర్ధంతి

*భువనగిరి రూరల్ డిసెంబర్ 23 ప్రభాతవార్త*

:మాజీ భారత ప్రధానమంత్రి పీవీ నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి జిల్లా పీవీ సాధన సమితి అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు మాట్లాడుతూ రాష్ట్రానికి ఆయన చేసిన సేవలను గుర్తించి రాష్ట్రంలో ఏదైనా ఒక జిల్లాకు పి.వి నరసింహ రావ్ పేరును పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దానం రామేశ్వరరావు, ఉపాధ్యక్షుడు విశ్వేశ్వరరావు, బిజెపి నాయకులు రామ్మోహనావు పట్టణ మాజీ అధ్యక్షులు పాలెం రామకృష్ణ, ఎన్ వి డి నాగేశ్వరరావు, సుబ్రహ్మణ్య శర్మ, మంచన మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

*ప్రభాతవార్త, సూర్యాపేట*



జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సూర్యాపేట జిల్లాలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ తో కలిసి ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి అధికారులతో వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముత్యాల బ్రాంచ్ కెనాల్ జాన్ పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ కొరకు కొత్త పైపులైన్స్, పంప్ హౌస్ పనులు జరుగుతున్నాయని తెలిపారు. నవోదయ ఉద్యానం కొరకు గడ్డిపల్లి మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో స్థల సేకరణ కొరకు పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అగ్రికల్చరల్ యూనివర్సిటీ కొరకు మఠంపల్లి మండలంలో స్ సుమారుగా 100 ఎకరాలు గుర్తించడం జరిగిందని రేపు స్థల పరిశీల కొరకు టీం ను పంపుతున్నట్లు కలెక్టర్ మంత్రికి తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కొరకు మ్యాపింగ్, ఆర్కిటెక్ వంటి పనులు ఏడబ్ల్యుఐడీసీ వారి ద్వారా జరుగుతున్నాయని తెలిపారు అనంతరం ఆర్ అండ్ బి ఈఈ సీతారామయ్య మాట్లాడుతూ హుజూర్నగర్ నియోజకవర్గంలో 10 పనులు, కోదాడలో ఆరు పనులు చేపట్టినట్లు తెలిపారు హుజూర్నగర్ మండలంలో క్రిస్టియన్ గ్రౌండ్ అప్లికేషన్ ఆఫ్ టౌన్ హాల్, మేళ్లచెరువులోని కమ్యూనిటీ హాల్ , రామాపురం లోనే కమ్యూనిటీ హాల్ చింతలపాలెంలో ఎంపీడీవో కార్యాలయం, తాసిల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ నిర్మాణం కొరకు అలాగే పాలకీడులో తాసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్ నిర్మాణం కొరకు, మినీ స్పోర్ట్స్ స్టేడియం కొరకు టెండర్లు పిలిచినట్లు మంత్రి కి తెలిపారు కోదాడలో కమిటీ హాల్ కోదాడ నియోజకవర్గంలో పలాభివృద్ధి పనులకు టెండర్లు ఆహ్వానించడం జరిగిందని త్వరలోనే టెండర్లు పూర్తి చేస్తామని తెలిపారు. ఫిబ్రవరి నెలలో మొదలుకానున్న పెద్దగట్టు జాతర చేపడుతున్న కార్యక్రమాలపై మంత్రి కలెక్టరునువివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతరకు సంబంధం శాఖలు అన్ని ఏర్పాట్లు చూడాలని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదుపు కలెక్టర్ రెవెన్యూ పి రాంబాబు, ఆర్డీవో కోదాడ సూర్యనారాయణ, ఈఈ ఇరిగేషన్ రామ్ కిషన్, సిపిఓ ఎల్ కిషన్ ,డి ఆర్ డి ఓ వివి అప్పారావు, డిటిడిఒ శంకర్ ,డిఇఓ అశోక్ ,ఇంజనీరింగ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలి

*చౌటుప్పల్, డిసెంబర్, 23 ప్రభాతవార్త*



అర్హులైన ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని కోరుతూ సిపిఎం పంతంగి గ్రామశాఖ ఆధ్వర్యంలో గ్రామ ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి చింతల శ్రీకాంత్‌లకు సిపిఎం నాయకులు సోమవారం విన్నవించారు. గ్రామంలో చేపట్టిన సర్వే సందర్భంగా వారికి పలు సమస్యలను తెలుపుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చీరిక సంజీవరెడ్డి, మండల నాయకులు బోయ యాదయ్య, రత్నం శ్రీకాంత్, నేరడి మహేష్, రొడ్డ సోని, బోయ మధు, మీసాల లింగయ్య, నక్క లింగస్వామి, సిద్దగోని శ్రీకాంత్, బోయ సాయి, కిరణ్ తదితరులున్నారు.

## ఉపాధ్యాయుల పనితీరుపై చర్య తీసుకోవాలని వినతి

*నేరేడుచర్ల డిసెంబర్ 23 ప్రభాతవార్త.*



నేరేడుచర్లమండలంలోఉపాధ్యాయుల పనితీరు ప్రజా ప్రతినిధుల ఆరోపణలపై తగు చర్యలు తీసుకోవాలని సోమవారం టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి కి వినతి పత్రం అందజేశారు, మండల పరిధిలోని కొంతమంది ఉపాధ్యాయులు స్వచ్ఛంద సేవా సంస్థల లో సభ్యులుగా .ఆఫీస్ బేరర్స్ గా విధులు నిర్వర్తిస్తూ స్వచ్ఛంద సేవ సంస్థలు నిర్వహించే వివిధ కార్యక్రమాల లో పాఠశాల లపనివేళ్లలో పాల్గొంటూ బోధనా అభ్యసన ప్రక్రియలను నిర్లక్ష్యం చేస్తున్నారని కొందరు ప్రజాప్రతినిధులు ఇచ్చిన ఆరోపినలపై తగు విచారణ చేసి పాఠశాలల పనివేళ్ళలలో ఉపాధ్యాయులు పాఠశాలలను వదిలి వెళ్ళకుండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలప్రధానోపాధ్యాయులందరికి సర్క్యులర్ పంపి తగు చర్యలు తీసుకోవాలి ని వినతి పత్రంలో కోరాం ్ప. ఈకార్యక్రమంలో నేరేడుచర్ల మండల శాఖ అధ్యక్షులు ఆర్.శ్రీనయ్యఉపాధ్యక్షులు వై.రామానుజంమండల ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ ఎన్. వెంకటేశ్వర్లు నాగాండ్లనరసింహారావు బి.వెంకటనర్స య్య కె.వెంకటేశ్వరరావు పివెంకటేశ్వర్లు వివరప్రసాద్ విరవీందర్ రెడ్డి; తదితరులు పాల్గొన్నారు

## రాజపేటలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల ఇంటింటి సర్వే.

*రాజపేట, డిసెంబర్ 23 ప్రభాతవార్త*



రాజపేట మండల కేంద్రంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల దరఖ ాస్తుల ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, జిల్లా మండల కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న వారు సర్వేలో పాల్గొనాలి

*రాజపేట డిసెంబర్ 23 ప్రభాతవార్త*



ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకొని ఇతర ప్రాంతాలలో నివసిస్తున్న వారు రెండు రోజుల్లో సర్వేలో పాల్గొనాలని రాజపేట మండల ప్రత్యేక అధికారి జినుకల శ్యాంసుందర్ ప్రజలను కోరారు. సోమవారం ఇంది రమ్మ ఇంటింటి సర్వేలో భాగంగా మండల ప్రత్యేక అధికారి జినుకల శ్యాంసుందర్, మండల పంచాయతీ అధికారి ఆవుల కిషన్ బృందం రేణికుంట, రాజపేట, కాల్వపల్లి గ్రామాలలో సందర్శించారు. ఇందిరమ్మ ఇంటిటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. మిగిలిన దరఖాస్తుదారులు ఎవరైనా ఉంటే తొందరగా వచ్చి సర్వే చేయించుకోవాలని కోరారు.

## విద్యార్థి సమస్యలపై ఎస్ఎఫ్ఐ రాజీలేని పోరాటం

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 23 ప్రభాతవార్త*

విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వాలపై రాజీ లేని పోరాటం చేస్తుంది ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం మాత్రమేనని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బాణోతు వినోద్‌కు మార్ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం సభ్యత్వ నమోదు కార క్రమం ప్రారంభించి ఆయన మాట్లాడుతూ స్వత ంత్ర భారతదేశంలో 1970లో ఏర్పడ్డ ఎస్ఎఫ్ఐ విదా ్యర్థి సంఘం నేటికి 54 సంవత్సరాలు పూర్తి చేసుకొని అధ్యయనం, పోరాటంపేరు తో నిరంతరం విద్యార్థుల సమస ్యల పరిష్కారం కొరకు వారి వెంట ఉండి నడుస్తుందని అన్నారు. విద్యార్థులు ఎస్ఎఫ్ఐలో సభ్యత్వం పొంది తమ హక్కుల పోరాటాల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వినయ్, ఎం.రాజు, రాజేష్, ప్రదీప్, లక్ష్మి తదితరు లు పాల్గొన్నారు.



## క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన శుభవార్త దేవాలయం

*మఠంపల్లి డిసెంబర్ 23 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలో మెదక్ తరువాత రెండవ అతిపెద్ద చర్చిగా పేరుగాంచిన మఠంపల్లి శుభవార్త దేవాలయం క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైంది రెండు రోజులపాటు జరగనున్న ఈ వేడుకలకు చర్చిని నిర్వాహకులు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు రంగురంగుల విద్యుత్ దీపాలతో చర్చని అలంకరించారు మంగళవారం అర్ధరాత్రి క్రీస్తు జననం సందర్భంగా సాయంత్రం 6 గంటల నుండి చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభమవుతాయి ఏసుక్రీస్తు అర్ధరాత్రి పశువుల పాకలో జన్మిస్తాడు ఆ ఇతివృత్తాంతాన్ని తెలియజేసే పశువుల పాకను చర్చి ప్రాంగణంలో అందంగా అలంకరించారు మంగళవారం అర్ధరాత్రి జరిగే ప్రత్యేక ప్రార్థనల్లో రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేయనున్నట్లు చర్చి నిర్వహకులు తెలియజేశారు ఎన్నో దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ చర్చికి రాష్ట్రంలోని నలుమూలల నుండి వివిధ చర్చిల ఫాదర్లు మత కన్యలు క్రైస్తవ భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొంటారని చర్చి ఫాదర్ మార్టిన్ పసల తెలిపారు బుధవారం ఉదయం క్రీస్తు జననం సందర్భంగా చర్చిలో దివ్య బలి పూజ కార్యక్రమానికి వేలాదిగా క్రైస్తవ భక్తులు పాల్గొంటారు సాయంత్రం గ్రామంలో బాల యేసు ప్రతిమతో ఊరేగింపు కార్యక్రమం కన్నుల పండుగ జరగనుంది చర్చి ప్రాంగణంలో రెండు రోజులపాటు వివిధ సంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు నిర్వాహకులు

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే , మధ్యాహ్న భోజన పథకం పరిశీలన,ఎంపీడీవో

*..నూతనకల్.. డిసెంబర్ 23 ప్రభాతవార్త.*



.మండల పరిధిలోని వెంకేపల్లి, చిల్పకుంట్ల గ్రామపంచాయతీలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఇందిర సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండ్ల సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించే మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి వారితో కలిసి భోజనం చేశారు. మధ్యాహ్న భోజన పథకంలో మెను ను తప్పక పాటించాలని సూచించారు. అనంతరం నర్సరీని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు

## దేశ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దిన పీవీ

*ప్రభాతవార్త, సూర్యాపేట*



భారతదేశంలో ప్రధానమంత్రి అధిష్టించిన మొదటి దక్షిణాత్యుడు ఒకే ఒక్క తెలుగు వాడు పీవీ నరసింహారావు అని ప్రముఖ విద్యావేత్త, కవి, గాయకుడు, హైదరాబాద్ భవిష్య విద్యాసంస్థల అకడమిక్ డీన్ కొంపెల్లి దశరథ తెలిపారు. సోమవారం అరవింద్ అభిమానుల సంఘం ఆధ్వర్యంలో పీవీ నరసింహారావు 20 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పీవీ నరసింహారావు తెలంగాణలో పుట్టడం మన అందరి అదృష్టం అన్నారు. వ అతనీ రచనల్లో ప్రఖ్యాతి చెందినది, ది ఇన్సైడర్ అనేది ఆయన ఆత్మ కథ. లోపలి మనిషిగా ఇది తెలుగులోకి అనువాదమైందన్నారు. పీవీ నరసింహారావు బహుభాషా కోవిదుడు అని 17 భాషల్లో అనర్గళంగా మాట్లాడగలరన్నారు. కోబాల్, బేసి,క్ యూనిక్స్ ప్రోగ్రామింగ్ వంటి మెషిన్ భాషలలో కూడా ప్రవేశం ఉందన్నారు. సహస్ర ఫన్ విశ్వనాథ సత్యనారాయణ రాసిన వెయ్యి పడగలకు హిందీ అనువాదం. ఈ పుస్తకానికి కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి అందుకున్నారన్నారు. ఫన్ లక్షత్ కోన్ గతో అన్న మరాఠీ పుస్తకానికి తెలుగు అనువాదం అబల జీవితం అని అన్నారు. ప్రముఖ రచయిత్రి జయప్రభ కవిత్వాన్ని ఆంగ్లంలోకి అనువదించాడన్నారు. తెలంగాణ సాయుధ పోరాట నేపథ్యంలో గొల్ల రామవ్వ కథ విజయ కలం పేరుతో కాకతీయ పత్రికలో 1949లో ప్రచురితమైందన్నారు. ఇవేగాక మరెన్నో వ్యాసాలు కలం పేరుతో వ్రాశాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవిష్య విద్యాసంస్థల సూర్యాపేట డివిజనల్ మేనేజర్ నామాల గురుమూర్తి, శ్రీరాములు, శ్రీనివాస చారి, మాధవి నల్గొండ డివిజనల్ మేనేజర్ వీరేష్ నవీన్ కుమార్ కోదాడ డివిజనల్ మేనేజర్ వెంకటేష్ రంగారెడ్డి డివిజనల్ మేనేజర్ శ్రీపతిరావు హైదరాబాద్ డివిజనల్ మేనేజర్ గోపాల్, లింగమూర్తి, వరంగల్ డివిజనల్ మేనేజర్ ఇండ్ల జయప్రసాద్ అరవింద్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయం

### - ఆర్డీవో వి.శ్రీనివాసులు

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 23 ప్రభాతవార్త*



ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరు ఆచరించడం ద్వారా ఒక ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని హుజూర్‌నగర్ ఆర్డీవో వి.శ్రీనివాసులు అన్నారు. సోమవా రం హుజూర్‌నగర్ పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌నందు నియోజకవర్గంలోని క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ వేడుకల సందర్భంగా ప్రేమ విందును ప్రభుత ్వం ఏరా ్పటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ సమాజంలో తోటి వారిపట్ల ప్రేమ, కరుణ, దయ, శాంతి, స్నేహం కలిగి ఉన్నప్పుడేసమాజంలో అందరి మద్య స్నేహ, సోదరభావం ఏర్పడుతుందని తెలిపారు. ప్రభుత్వం ప్రతి ఏడాది సెమీ క్రిస్మస్ వేడుకలను అధికారికంగా నిర్వహిసు ్తందని తెలిపారు. హుజూర్‌నగర్‌లో ప్రభుత్వం క్రైస్తవుల స్మశానవాటిక నిర్మాణంకు స్థలం, నిధులు ఇచ్చి వారి సంక్షేమానికి కృషిచేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశా రు. గ్రామీణ ప్రాంతాల్లో స్మశాన వాటికల నిర్మాణం కోసం రూ.3 లక్షలు ప్రభుత్వం అందిసు ్తందన్నారు. అంతేగాకుండా విదేశాల్లో చదువ ుకునే క్రైస్తవ విద్యార్థులకు రూ.20 లక్షల రుణ సదుపాయం, పట్టణ ప్రా ంతాల్లో రూ.5 లక్షలు, ఉచిత ఉద్యోగాల కోచింగ్ సౌకర్య ంతోపాటు ఉపాధి అవకాశాల కోసం రుణ ాలందించి అందు లో కొంత మాఫీ చేయడం జరుగుతు ందన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ సంపత్‌రెడ్డి, ఐఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి నాగన్నగౌడ్, త హసిల్దార్లు బండ కవిత, సురేందర్‌రెడ్డి, జ్యోతి, సిఐ జి.చరమందరాజు, పాస్టర్లు జాషువా, ప్రాంక్లిన్, సుధాకర్, దేవదానం, దేవసహాయం, ఫిలిప్స్, అబ్రహం, బాలు నాయక్, దేవభిక్ష ం, కృపానందం, సతీష్, రాజు, కౌన్సిల ర్లు కస్తాల శ్రావణ్ కుమార్, సతీష్, కోలపూడి యోహాన్, ముక్కంటి, ఒగ్గు విశాఖ, క్రైస్తవ కుటుంబ సభ్యులు

## నాగరాజు కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా కృషి

**- నాగరాజు కుటుంబానికి రూ.10 వేలు అందించిన ఎంపిడివో సరోజ**

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 23 ప్రభాతవార్త*



నియోజకవర్గంలోని గరిడేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్‌గా పనిచేస్తూ అకాల మరణం చెందిన ఇందిరాల నాగరాజు కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా చూస్తానని గరిడేపల్లి ఎంపిడివో సరోజ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లో జరిగిన ఇందిరాల నాగరాజు దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొ ని భార్య రేణుకకు రూ.10 వేల ఆర్థిక సహాయం ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మృతుడు నాగరాజు కుటు ంబంలో ఒక రికి ప్రభుత్వ ఉద్యోగంతోపాటు ఉద్యోగ పరంగా ఆయనకు రావల్సిన ఆర్థిక మొత్తాన్ని వారి కుటుంబానికి వచ్చేలా శాఖపరంగా సహాయ సహకారాలు ప్రత్యేకంగా అందించి కుటుం బాని ్న ఆదుకుంటామని ఆమె అన్నారు. ఈ కార ్యక్రమంలో ఎంపివో హరిసింగ్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షులు పిడమర్తి ఇంద్రబాబు, ఉద్యోగు లు పిచ్చయ్య, వరుణ్, దుర్గయ ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 94 దరఖాస్తులు

## ప్రజావాణి విన్నపాలను వెంటనే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

*ప్రభాతవార్త, సూర్యాపేట*

కలెక్టర్ సమావేశ మందిరం లో సోమవారము జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ డి రాంబాబుతో కలిసి స్వీకరించారు. ఈరోజు ప్రజావాణిలో మొత్తం 94 దరఖాస్తులు రాగా శాఖ లవారీగా దరఖాస్తులను అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రయాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో వారికి తగు వివరణ ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు . త్వరలో రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపు కొరకు జనవరి లో డ్రా తీయటానికి అధికారులు తమ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఫిబ్రవరి నెలలో



జరిగే పెద్దగట్టు జాతరకు సంబంధిత శాఖ అధికారులు ప్రణాళిక సిద్ధం చేయాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు కొన్ని శాఖలకు చెందిన అధికారులు తమ నివేదికను అందజేయలేదని రేపటికల్లా పూర్తి నివేదికను అందజేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ సతీష్ కుమార్, డి ఆర్ డి ఓ అప్పారావు, డిటిడిఓ శంకర్, సి పి ఓ ఎల్ కిషన్, వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్ నాయక్ ,పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్ ,డి ఈ ఓ అశోక్, డి డబ్ల్యు ఓ నరసింహారావు, కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. .

# వార్త కథనానికి స్పందించిన కలెక్టర్

*ప్రభాతవార్త డిసెంబర్ 23 బొమ్మలరామారం :*



వార్త దినపత్రికలో ప్రచురితమైన ప్రభుత్వ కాళీ భవనాలను మాకు కేటాయి ంచారు అనే కథనానికి సోమఎారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం హను్మంతరావు వెంటనే స్పందించి ఎమ్మార్వో శ్రీనివాస్ కు కాళీ భవనాల దగ్గరికి వెళ్లి సంబంధిత రిపోర్టును వెంటనే పంపించాలని ఆదేశించారు ఇంత త్వరగా జిల్లా కలెక్టర్ స్పం దించినందుకు గ్రామ యువకులు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు త్వరలో మంచి నిర్ణయం తీసుకొని వాటిని ప్రజలకు ఉపయోగపడే విధంగా చూడాలన్నారు గ్రామంలోని యువకులు నాయకులు ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు

# ఆక్రమణలు తొలగించాలంటు నోటీసులు

- కల్మల్‌చెర్వు రోడ్డు నిర్మాణంలో అధికారుల ఆదేశాలు
- ఇరువైపుల 50 అడుగుల వరకు నిర్మాణం
- ఆక్రమణలు కాపాడేందుకు షురువైన ఫైరవీలు
- నిబంధనల మేరకు తప్పదంటున్న అధికారులు

*గరిడేపల్లి,డిసెంబర్ 23 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన గరిడేపల్లిలో కల్మల్‌చెర్వు రోడ్డు నిర్మాణం అధికారులకు తలనొప్పిగా మారింది. నిబంధనలకు తూట్లుపొడిచి ఫైరవీలతో తమ ఆక్రమణలను కాపాడుకునేందుకు ప్రయత్నాలు చేస్తుండటం అధికారులకు అడ్డంకిగా మారింది. గరిడేపల్లి నుంచి కల్మల్‌చెర్వు మీదుగా అలింగాపురం గ్రామం వరకు డబుల్ రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం 30 కోట్లు మంజూరు చేసింది. ఈరోడ్డు నిర్మాణం అంతా బాగానే ఉంది. మండల కేంద్రమైన గరిడేపల్లిలో మిర్యాలగూడ – కోదాడ ప్రధాన రహదారి నుంచి స్థానిక అయ్యప్పస్వామి దేవాలయం వరకు నిర్మించే రోడ్డు విషయంలో కేవలం ఒక అర కిలోమీటర్ రోడ్డు నిర్మించే విషయంలో అధికారులకు తలనొప్పిగా మారింది. గరిడేపల్లి మెయిన్‌రోడ్డు నుంచి కల్మల్‌చెర్వు రోడ్డు నిర్మాణంలో ఇరువైపుల కొంతమంది యిష్టానుసారంగా ఆక్రమణలు చేపట్టారు. దీంతో రోడ్డు ఇప్పటికే కుదించకపోయింది. ప్రస్తుతం ఈరోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు కావటం రోడ్డు వెడల్పు చేసేందుకు అధికారులు సిద్దపడటంతో ఆక్రమణదారులకు మింగుడుపడటం లేదు. దీంతో ఆక్రమణలు గుర్తించిన ఆర్అండ్‌బి అధికారులు వీటిని తొలగించాలంటు గ్రామపంచాయతీని ఆదేశించారు. అధికారుల ఆదేశాలకు అనుగుణంగా పంచాయతీ అధికారులు సంబంధిత ఆక్రమణదారులకు నోటీసులు అందచేశారు. నోటీసులు అందుకున్న ఆక్రమణదారులు ఫైరవీలు మొదలుపెట్టారు. రోడ్డువెడల్పు అయ్యి డబుల్ రోడ్డు నిర్మిస్తే అభివృద్ధి జరిగే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఈ ఆక్రమణలతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. అనేక ప్రమాదాలు చోటుచేసుకున్న సంఘటనల ఎన్నాయి.గతంలో కల్మల్‌చెర్వు గ్రామానికి గరిడేపల్లి గ్రామం నడిబొడ్డు నుంచి వెళ్లేవారు.కాలనుగుణంగా మెయిన్‌రోడ్డు నుంచి కల్మల్‌చెర్వు మీదుగా అలింగాపురం వరకు రోడ్డు ప్రభుత్వం నిర్మించింది. ఈరోడ్డును సుమారు 40 సంవత్సరాల క్రితం నిర్మించారు.ఈరోడ్డు నిర్మాణం జరిగిన సమయంలో ఇరువైపుల ఎలాంటి నిర్మాణాలు లేవు, రోడ్డు నిర్మాణం జరిగిన కొన్ని సంవత్సరాల అనంతరం ఇండ్ల నిర్మాణం జరిగింది. ఇప్పుడు పరిస్థితులకు, ట్రాఫిక్‌కు అనుగుణంగా డబుల్‌రోడ్డు నిర్మాణం చేస్తున్నారు.ఈనిర్మాణంలో రోడ్డు వెడల్పు చేయాల్సివచ్చింది. దీనిలో భాగంగా ఇరువైపుల 50 అడుగులు నిబంధనల మేరకు రోడ్డు నిర్మాణం చేసేందుకు అధికారులు, కాంట్రాక్టరు రంగం సిద్దం చేశారు.అందరికి ఉపయోగపడే ఈరోడ్డు కేవలం కొంతమంది ఆక్రమణదారుల చేసే ఫైరవీలతో రోడ్డు నిర్మాణం ఆపే ప్రయత్నం చేయటం సరైందికాదని పరిసర గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో మిర్యాలగూడ – కోదాడ ప్రధాన రహదారి నిర్మాణంలో కల్మల్‌చెర్వు క్రాస్‌రోడ్డు వద్ద ఒకవైపు ప్లాట్‌ఫాం ఎక్కువగా ఉండి మరోవైపు తక్కువగా ఉండేవిధంగా నిర్మించడంతో వ్యాపార దుకాణదారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఆరోడ్డు నిర్మాణంలో కూడా కొంతమంది స్వార్ధపరులు రాజకీయ అండతో, ఫైరవీలతో వారికి అనుకూలంగా రోడ్డు నిర్మాణం జరిగేవిధంగా చేసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి.దీనిని దృష్టిలో పెట్టుకుని గరిడేపల్లి నుంచి అలింగాపురం వరకు నిర్మించే రోడ్డు విషయంలో రాజకీయ జోక్యం లేకుండా ఫైరవీలుకు తావులేకుండా రోడ్డు నిర్మాణం నిబంధల మేరకు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. పంచాయతీ కార్యదర్శి వివరణ : రోడ్డు నిర్మాణం విషయంలో నోటీసులు అందించిన విషయంపై గరిడేపల్లి పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు మాట్లాడుతు గరిడేపల్లి నుంచి అలింగాపురం వరకు నిర్మించే రోడ్డు నిర్మాణంలోభాగంగా గరిడేపల్లిలోని మెయిన్‌రోడ్డు నుంచి అయ్యప్పస్వామి దేవాలయం వరకు ఇరువైపుల రోడ్డు మధ్య నుంచి 50 అడుగుల మేరకు ఎలాంటి నిర్మాణాలు ఉన్నా వాటిని స్వచ్ఛందంగా తొలగించుకోవాలని,దీనికి కొంత సమయం ఇచ్చామని ఆసమయం దాటితే జెసిబితో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలోతొలగించడం జరుగుతుందని సంబంధిత ఆక్రమణదారులకు నోటీసులు అందించామని తెలిపారు. ఈరోడ్డు నిర్మాణంలో ఆర్అండ్‌బి అధికారులు ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ నోటీసులు అందచేసినట్లు ఆయన వివరించారు.

# సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేద్దాం

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్

*మిర్యాలగూడ, డిసెంబర్ 23 ప్రభాతవార్త*

ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా, సమన్వయంతో వ్యవహరించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యేబత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. అత్యధిక జన సామర్ధ్యంగా మిర్యాలగూడ మున్సిపాలిటీలో ట్రాఫిక్ సమస్యను నియంత్రించేందుకుఅవగాహన కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ సిబ్బంది, పోలీస్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులతో పట్టణంలోని ప్రధాన వీధులగుండా ట్రాఫిక్ నియంత్రణ ర్యాలీ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూగత వైఫల్యాల గురించి చర్చించుకోవడం మానేసి సమస్యల పరిష్కారం కొరకు అవసరమైన కార్యచరణ రూపొందించుకొని పలు ప్రధానరహదారులతో పాటు పండ్ల వ్యాపార కూడల్లో జన సామర్ధ్యం వల్ల కలుగుతున్న ట్రాఫిక్ సమస్యల నియంత్రణకు,





అవసరమైన వసతుల గురించిచేయాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులకు, మున్సిపల్ సిబ్బందికి వ్యాపారులు ప్రజలు సహకరించాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణకొరకు చర్యలు అందరికి ఇబ్బంది కలిగిన వారందరూ సహకరిస్తే భవిష్యత్ మంచిగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడడిఎస్పి రాజశేఖర్‌రాజు, పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, మిల్లర్స్ ప్రధానకార్యదర్శి బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), కర్నాటి రమేష్, గుడిపాటి నవీన్, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి,పందిరి అనిత, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకిరాములు, సిఐలు కోట కరుణాకర్, నాగార్జున, ఎస్ఐలు పి.లోకేష్, రాంబాబు, బండి మోహన్‌బాబుయాదవ్, సైదిరెడ్డి, ఎఎస్ఐలు తబితా, గోపమ్మ , మాజీ ఎంపిటిసి బెజ్జం సాయి, సారెడ్డి శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

*భువనగిరి రూరల్ డిసెంబర్ 23 ప్రభాతవార్త*

:విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యత ప్రమాణాలను పటించాకుండా నిర్లక్షయం వహించడంతో జిల్లా కలెక్టర్ హనుమంతు రావు రాయగిరి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అండాలు, ఫుడ్ కమిటీ సభ్యులకు నోటీసులు జారీ చేశారు.భువనగిరి మండల కేంద్రంలోని రాయగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా వంట చేసిన విధానంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు వారికి సరిపడా వండుతున్నారా లేదా అని అయన స్వయంగా పరిశీలించి విద్యార్థులకు ప్రభుత్వం జారీ చేసిన కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తెలియజేశారు. బిల్లులు పెండింగ్ ఉన్నవని హెడ్మాస్టర్ తెలుపగా జిల్లా కలెక్టర్ స్పందించి విద్యాశాఖ అధికారితో మాట్లాడి పెండింగ్ లో ఉన్న బిల్లులు వేగవంతం చేయాలన్నారు..ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అండాలు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

